APTEL/2008/28200

# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం

సంపుటి: 16 సంచిక : 71 కరీంనగర్ గురువారం, జులై 18, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## రాజకీయ కక్షలకు కొన్ని పరిమితులు ఉంటాయి : కేటీఆర్

రాజకీయ కక్షలు, ప్రతీకారాలకు కొన్ని పరిమితులు ఉంటాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి ప్రతీకారాలకు ఎక్కువ రోజులు చెల్లవని సుప్రీంకోర్టు తాజా నిర్ణయం పునరుద్ఘాటిస్తుందని తెలిపారు. కేసీఆర్ మీద అధికార దుర్వినియోగంపై న్యాయస్థానం ప్రతిష్ఠాత్మక తీర్పునిచ్చిందని అన్నారు. త్వరలోనే ప్రజాక్షేత్రంలో కూడా ఇలాంటి తీర్పే రాబోతుందని తెలిపారు.

## రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే రుణమాఫీ

హైదరాబాద్ : రైతు దేశానికి వెన్నెముక. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేస్తున్నామని రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలి. అంతిమంగా రైతు సోదరులు ఆర్థికంగా బలపడడానికి రైతాంగానికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అందు కే రైతులకు రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నది. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్ర బాగుంటుంది,



# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

గురువారం, జులై 18, 2024


## పేద ప్రజల ఆర్థిక ఎజెండాను అమలు చేయండి!

ప్రజాస్వామ్యంలో పాలకులు అమలు చేసే ఆర్థిక, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు నిత్యం సమాజంలో వ్యక్తమయ్యే ఆకాంక్షలను, అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించాలి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఒక నూతన అధ్యాయానికి నాంది పలికాయి. అధికార పార్టీ అధికారానికి కత్తెర వేయడం, ప్రతిపక్ష పార్టీకి మరింత బలాన్ని చేకూర్చడం ఈ ఎన్నికల సారాంశం. నరేంద్ర మోదీ పదేళ్ళ పాలనలో అమలు జరిపిన తిరోగమన ఆర్థిక విధానాలకు నియంత్రణ పెట్టాలని ఓటర్ల నిర్ణయం చెప్పకనే చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ల సహకారంతో మాత్రమే బీజేపీ 18వ లోక్‌సభలో అధికారం పొంది కొలువు తీరింది. ఈ ప్రజా తీర్పుతో నియంతృత్వ పోకడలను, ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలను ప్రజలు అంగీకరించలేదని భావించాలి. పేద ప్రజలను నిత్యం వేధిస్తున్న ఆర్థిక సమస్యలు ముఖ్యంగా ధరల పెరుగుదల, పెరిగిన పరోక్ష పన్నుల భారం, నిరుద్యోగ సమస్య, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. గత పదేళ్ళల్లో అనేక అత్యవసర వస్తువుల ధరలు వందశాతం పెరిగాయి. విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ చేయడం వలన పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం లభించని దుస్థితి ఏర్పడింది. ధరల పెరుగుదల పరోక్ష పన్నుల భారం పేద ప్రజల నడ్డి విరుస్తున్నదని పాలకులు గుర్తించలేకపోయారు. ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు 50 శాతం తగ్గినప్పటికీ మనదేశంలో మాత్రం పెట్రోలు, డీజిలు, వంట గ్యాస్ ధరలు గత పదేళ్ళల్లో 80 శాతానికి పైగా పెరిగాయి. ప్రతి ఏటా వేలాది కోట్ల రూపాయల నికర లాభం ఆర్జించే కార్పొరేట్ సంస్థలపై విధించే కార్పొరేట్ పన్నును తగ్గించారు గానీ పేద మధ్యతరగతి ప్రజలపై మోపుతున్న ప్రత్యక్ష, పరోక్ష పనుల భారం మాత్రం తగ్గడం లేదు. సరళీకరణ, ప్రైవేటీకరణ ప్రభావంతో దేశ ఆర్థిక వ్యవస్థ కేవలం ఉద్యోగిత లేని వృద్ధిని సాధిస్తున్న విషయం గమనించాలని ప్రజలు ఈ ఎన్నికల ద్వారా అధికార పక్షానికి సూచించారు. కుబేరుల ఆస్తులు పెరగడం ద్వారా భారత్ వికసించవచ్చునేమో గాని పెరుగుతున్న వృద్ధిరేటు పేద వర్గాలకు పంచింది అంతంత మాత్రమే. మనం గత యాభై ఏళ్ళ నుండి పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం పథకం కొనసాగింపే ఇందుకు చక్కటి ఉదాహరణ. కుబేరుల, ధనవంతుల అభివృద్ధి ద్వారా దీర్ఘకాలంలో పేదలకు కూడా ఎంతో కొంత ప్రయోజనం లభిస్తుందని చెప్పే 'ట్రికిల్ డౌన్' ఆర్థిక సిద్ధాంతం ప్రకారమే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు అమలు అవుతున్నాయి. 76 సంవత్సరాల స్వతంత్ర దేశంలోని పేద ప్రజలకు కనీసం నాణ్యమైన విద్య వైద్యం అందించలేని దుస్థితిలో భారతదేశ అభివృద్ధి సాగుతున్నదని పాలకులు గుర్తిస్తే మన ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది. నూతన ఆర్థిక విధానాల వల్ల వెనుకబడిన ప్రాంతాలు, జిల్లాలు, ఆదివాసీలు, గిరిజన ప్రాంతాలు, ఎలాంటి రాజ్యాంగ భద్రత లేని బహుజన వెనుకబడిన కులాల ప్రజలు ఈ ఉపాధి కొరవడిన వృద్ధిలో భాగస్వామ్యానికి నోచుకోకుండా పోతున్నారు. 55శాతం జనాభా ఉన్న వెనుకబడిన కులాలకు తగిన న్యాయం చేయడానికి అధికార పార్టీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అంతేకాకుండా సమగ్ర కుల గణనకు, జనాభా లెక్కలకు కూడా ఇష్టపడటం లేదు. ప్రతి ఏటా ఐక్యరాజ్యసమితి డెవలప్‌మెంట్ ప్రోగ్రాం రూపొందించే మానవాభివృద్ధి సూచిక ప్రకారం దాదాపు 180 దేశాల్లో మన దేశం గత పదేళ్ళల్లో 126వ స్థానం నుంచి 134 స్థానానికి దిగజారింది. మానవాభివృద్ధిలో భారతదేశం అనేక తూర్పు ఆసియా దేశాల కంటే మరింత వెనుకబడి ఉన్న విషయం మన పాలకులకు తెలియనిదేమీ కాదు. మెజారిటీ ప్రజలకు కనీసం విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఇటీవలి ఎన్నికలు ఋజువు చేస్తున్నాయి. ఒకపక్క ప్రతి వస్తువుపైన విధించిన జీఎస్టీ భారాన్ని, అదేవిధంగా నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను పేద ప్రజలు భరించలేక కనీస అవసరాలు తీర్చుకోలేక సతమతమవుతున్నారు. ఉపాధి అన్వేషణలో లక్షలాదిమంది యువతీ యువకులు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, బిహార్ రాష్ట్రాల నుంచి దక్షిణాది రాష్ట్రాలకు వస్తూ రోజువారి వేతనాలకు శ్రమిస్తున్నారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన లక్షలాదిమంది కార్మికులు అష్టకష్టాలు పడుతూ జీవనోపాధిని పొందుతున్నారు. ఇటీవలి ఎన్నికలలో రాజ్యాంగం, రిజర్వేషన్లు, అల్ప సంఖ్యాక వర్గాల హక్కులు మొదలైన అంశాలు విస్తృతంగా చర్చకు వచ్చాయి. కానీ పేద ప్రజలు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ధరల పోకడ, ప్రాంతాల సామాజిక వర్గాల మధ్య పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, సామాజిక భద్రత అనే అంశాలు పాక్షికంగానే చర్చకు వచ్చాయి. అతిత్వరలోనే మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది. ఎన్నికలలో ప్రజల మనోభావాలను అదేవిధంగా మారుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా పేద ప్రజల ఆర్థిక ఎజెండాను అమలు చేయవలసిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తించవలసిన అవసరం ఉంది. పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని కేంద్రం విధిస్తున్న ఆదాయపు పన్ను, జీఎస్టీ, పెట్రోల్, డీజిల్ గ్యాస్ లాంటి నిత్యవసర వస్తువులపై విధిస్తున్న పరోక్ష పన్నులు సవరించాలి. రాజ్యాంగ వ్యవస్థలను, విలువలను, హక్కులను కాపాడుకుందాం అని ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్షాలు లేవనెత్తిన విషయాలను ప్రజలు ఓటు వేసే సమయంలో నిర్లక్ష్యం చేయలేదని కూడా పాలక పక్షం గుర్తిస్తే మంచిది.

## మళ్లీ మంచిరోజులు!

# యుద్ధప్రాతిపదికన చెరువుల పునరుద్ధరణ

# రూ. 25 కోట్లతో ముమ్మరంగా పనులు

## 10వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్నదే లక్ష్యం



భూపాలపల్లి కలెక్టరేట్, జూలై 17 : గత ఏడాది సంభవించిన ప్రకృతి వైపరీత్యాన్ని తలచుకుంటే.. ఇప్పటికీ వెన్నులో వణుకు వస్తోంది. జూలై 27 రాత్రిని మరచిపోలేం. కుంభవృష్టి వర్షం భూపాలపల్లి జిల్లాను అతలాకు తలం చేసింది. వాగులు వంకలు పొంగిపోర్లాయి.. చెరువులు దెబ్బతిన్నాయి. జలదిగ్బంధనంలో జనం చిక్కుకొని విలవిలలాడారు. ఊర్లను వరద ముంచెత్తింది. ఇల్లు చెదిరి అనేక మంది నిరాశ్రయులయ్యారు. పలువురు ప్రాణాలు కోల్పోయారు. పొలాల్లోకి నీరు చేరి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలతో భూపాలపల్లి నియోజకవర్గంలోని చెరువులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఏడు మండలాల పరిధిలో మొత్తం 162 చెరువులు ధ్వంసమయ్యాయి. మరింత నష్టం వాటిల్లకుండా వీటిలో కొన్నిటిని రైతుల సాయంతో నీటిపారుదల శాఖ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేశారు. మిగిలిన 124 చెరువుల్లో కొన్నిటి కట్టలు పూర్తిగా కొట్టుకుపోయాయి. మరికొన్నిటి మత్తడులు, తూములు ధ్వంసమయ్యాయి. ఎక్కువ శాతం చెరువులు కట్టలు కోట్టుకుపోవడంతోపాటు పొలాలకు సాగు నీరందించే కాల్వలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. భూపాలపల్లి మండలంలో కొత్తపల్లి(ఎస్ఎం), రేగొండ మండలంలోని చిన్నకోడేపాక తది తర పెద్ద చెరువులు వరద ఉధృతితో పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్ని వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయి. వానలకు దెబ్బతిన్న చెరువుల్లో కొన్నిటిని అధికారులు అప్పటికప్పుడు పునరుద్ధరించి సాగునీరు అందించారు. మిగి లిన 124 చెరువులు మాత్రం పూర్తిగా ధ్వంసం కావడంతో రైతులు గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు వేయలేదు. సాగునీరు అందక సుమారు 10వేల ఎకరాలు పూర్తిగా బీడువారిపోయాయి. భూపాలపల్లి నియోజకవర్గంలో పూర్తిగా దెబ్బతిన్న 124 చెరువుల పునరుద?రణ పనులను అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. రూ. 25 కోట్ల ప్రత్యేక నిధులతో ఆయకట్టుకు ఖరీఫ్ పంటకు నీరు అందించేలా ప్రణాళికలు రూపొందించారు. దెబ్బతిన్న చెరువుల కట్టలు, మత్తళ్లు, తూములను పునరుద్ధరిస్తున్నారు. 75 శాతం చెరువులకు సం బంధించిన పనులను ఇప్పటికే పూర్తి చేసిన అధికారులు కాల్వల పునరు ద్ధరణపై దృష్టి సారించారు. రైతులు పంటలు వేసుకునే సమయం సమీపి స్తుండటంతో పనుల్లో వేగం పెంచారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు చెరువులు దెబ్బతినడంలో అధికా రుల అలసత్వం ఉన్నట్లు అప్పట్లో విమర్శలు వచ్చాయి. చేపలు కొట్టుకుపోకుండా మత్తళ్లకు స్థానిక మత్సకారులు ఏర్పాటుచేసుకున్న పనులే చెరువులు కొట్టుకుపోవడానికి కారణమని నిర్ధారించిన నీటిపారుదల అధికారులు అప్పటి ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చుకున్నారు. వరదల వల్ల చెరువు మత్తడి గుండా చేపలు కొట్టుకుపోకుండా మత్సకారులు ఇసుప జాలీలను కట్టారు. చెరువులోకి వచ్చే వరద నీరు బయటకు వెళ్లే క్రమంలో మత్తళ్ల వద్ద అక్రమంగా ఏర్పాటుచేసిన ఇనుప జాలీలకు వరదల్లో వచ్చే చెత్తాచెదారం పేరుకుపోయి అడ్డుకట్టగా ఏర్పడి కట్టలపై ఒత్తిడి ఏర్పడిందని తెలుస్తోంది. దీంతో కట్టలు కొట్టుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. భూపాలపల్లి మండలం కొత్తపల్లి(ఎస్ఎం) శివారు దొమ్మటిపల్లి చెరువు, రేగొండ మండలం చిన్నకోడేపాక చెరువులు ఈ కారణంతోనే తెలిపోయాయి. మరిన్ని చెరువులు కూడా ఇలానే ధ్వంసమయ్యాయి. మత్తడి గుండా చేపలు కొట్టుకుపోకుండా తెరలు మాత్రమే ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా మత్స్యకారులు పటిష్ఠ జాలీలను ఏర్పాటు చేసుకోవడం వల్లే చెరువులు తెగిపోవడానికి కారణమని తెలుస్తోంది.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద



కరీంనగర్, జూలై 17 : రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నేరెళ్ల శారదను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్‌లోని బుద్ధభవన్‌లో ఆమె ఉదయం 10 గంటలకు బాధ్యతలను స్వీకరించనున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే 37 కార్పొ రేషన్లకు చైర్మన్లను నియమిస్తూ మార్చి 15న జీవో ఆర్‌టీ 445 జారీకాగా ఎన్నికల కారణంగా పెండిం గ్‌లో పడిపోయింది. ఇదే సమయంలో ఈ నియామకాలపై కొన్ని అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఎన్నికల తర్వాత కూడా ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని పెండింగ్‌లో పెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇతర మంత్రులతో కలిసి ఇటీవల ఢిల్లీ వెళ్లి జాతీయ నాయకత్వంతో చర్చలు జరిపి ఈ నియామ కాలకు ఆమోదముద్ర వేయించుకున్నారు. దీనితో ఈనెల 8న మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా 35 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ పెండింగ్‌లో పెట్టిన జీవోను విడుదల చేశారు. గతంలో ఈ నియామకాలలో 37 మందికి పదవులు లభించగా అందులో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవి పొందిన జిల్లాకు చెందిన మహిళా కాంగ్రెస్ నేత, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు నేరెళ్ల శారదకు అవకాశం కల్పించారు. 35 మందికి మాత్రమే నియామకాలు ఇస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గవర్నర్ ఆమోద ముద్ర కోసం మహిళా కమిషన్ చైర్మన్ పదవికి జీవో వెలువడలేదు. తాజాగా మంగళవారం ప్రభుత్వం మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారదను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించను న్నారు. క్రియాశీల కార్యకర్తగా పార్టీకి విధేయతతో చాలా కాలంగా పనిచేస్తూ పార్టీ పటిష్ఠతకు వివిధ హోదాల్లో కృషిచేసిన నేరెళ్ల శారద మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవి కట్టబెట్టారు. పార్టీ పటిష్ఠతకు కృషి చేసిన కాంగ్రెస్‌పార్టీ విధేయతకు పదవులను ఇచ్చి సముచిత ప్రాధాన్యం కల్పించినట్లయింది.

# కేంద్ర బడ్జెట్‌పై కోటి ఆశలు!

దాదాపు ఆరేళ్ళ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌లో సముచిత వాటా లభించే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. రాష్ట్ర విభజన అనంతరం 2014-18 మధ్య కాలంలో ఏపీకి ఆశించిన స్థాయిలో ఎన్డీఏ-1 ప్రభుత్వం సాయం చేయలేదు. 2019-2024 మధ్య ఐదేళ్ల కాలంలోనైతే చెప్పనే అక్కర్లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని నాటి వైసీపీ ప్రభుత్వం గట్టిగా నిలదీసిన సందర్భం ఒక్కటీలేదు. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన పన్నుల వాటాలో కోతపడినా జగన్ పార్టీ ఎంపీలు ఏ ఒక్కరూ పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని నిలదీయలేదు. కేంద్ర బడ్జెట్, రైల్వే బడ్జెట్‌లలో రాష్ట్రానికి అన్యాయం జరిగినా ఎవరూ పెదవి విప్పలేదు. చివరకు కేంద్రం ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ఇవ్వజూపిన నిధుల్ని కూడా తెచ్చుకోలేకపోయిన దుస్థితి నాటి ప్రభుత్వానిది. కేంద్రంలో గత రెండు ప్రభుత్వాలూ సంకీర్ణ ప్రభుత్వాలే అయినప్పటికీ బడ్జెట్‌లు మాత్రం సంకీర్ణ బడ్జెట్‌లు కావు. కానీ, ఈసారి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయేది మాత్రం కచ్చితంగా సంకీర్ణ బడ్జెట్ అని చెప్పొచ్చు. మరో విధంగా చెప్పాలంటే ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీలకు చెందిన రాష్ట్రాల సమస్యలకు కొంతమేర ఈ బడ్జెట్‌లో పరిష్కార మార్గాలు లభించే అవకాశం ఉంది. పరిపాలనారంగంలో ఎంతో అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టి నెలరోజులు గడవకముందే జూన్ 5, 6 తేదీలలో చేసిన ఢిల్లీ పర్యటన ఆసాంతం బిజీబిజీగా ఎక్కే గడప, దిగే గడప మాదిరిగా జరిగింది. ప్రధానమంత్రి మోదీతో సహా హోం, ఆర్థిక, రక్షణ, వాణిజ్య, రహదారులు రవాణా, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, ఇంధన, పెట్రోలియం శాఖల మంత్రులను స్వయంగా కలిసి రాష్ట్ర స్థితిగతులను వివరించారు. ఆయా రంగాల్లో అందించవలసిన సాయంపై వారందరికీ వినతి పత్రాలు అందించారు. వీరందరితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర సమస్యల తీవ్రతను వారి దృష్టికి తీసుకెళ్లి సుదీర్ఘంగా చర్చించారు. వీరితోపాటు 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగరియాతో సైతం సమావేశం అయ్యారు. ఈ పర్యటనలోనే ఆయన పలువురు పారిశ్రామికవేత్తలను కలిసి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. అంతేకాదు.. కేంద్రస్థాయిలో ఉన్న సీనియర్ అధికారులకు విందు ఏర్పాటు చేసి తన రాష్ట్రానికి సహాయం చేయడంలో త్వరితగతిన స్పందించాలని కోరారు. కేవలం రెండు రోజుల వ్యవధిలో చంద్రబాబు నాయుడు జరిపిన ఈ సుడిగాలి ఢిల్లీ పర్యటనకు మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎనలేని ప్రాధాన్యం లభించింది. ఆయనతో సమావేశమైన అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తన ట్విట్టర్ హ్యాండిల్‌లో 'డైనమిక్ లీడర్ చంద్రబాబుతో జరిపిన సమావేశం ఉత్సాహంగా సాగింది. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి బాటన సాగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ పురోగతి, వృద్ధి కోసం ఎలా సాయం చేయాలన్న అంశంపై చర్చించాం' అని పేర్కొన్నారు. అమిత్‌షా మాత్రమే కాదు, చంద్రబాబుతో భేటీ జరిపిన కేంద్ర మంత్రులు పియూష్ గోయెల్, నితిన్ గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్, మనోహర్‌లాల్ ఖట్టర్‌లు కూడా తమ ట్విట్టర్ ఖాతాల ద్వారా సానుకూల సందేశాలు పంపారు. ప్రస్తుత ఎన్డీఏ-3 ప్రభుత్వం మనుగడ ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం, బిహార్‌లోని జనతాదళ్ (యు)ల మద్దతుపై ఆధారపడి ఉన్నదన్నది బహిరంగ రహస్యమే. కానీ, ఎంతో వివేచన గలిగిన చంద్రబాబునాయుడు బీజేపీకున్న ఈ బలహీనతను ఆసరా చేసుకొని రాష్ట్రానికి సాయం చేసే విషయంలో కండిషన్లు పెట్టాలని అనుకోవడం లేదు. చంద్రబాబు నాయుడు 1999లో నాటి వాజపేయి ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ఇచ్చినపుడు కూడా బేషరతుగానే సపోర్టు చేశారు. కాకుంటే, నాటి ప్రధాని వాజపేయి చంద్రబాబునాయుడి పట్ల ఎనలేని అభిమానం చూపేవారు. ఏది అడిగినా కాదనలేదు. అలాగని చంద్రబాబు నాయుడు కోరినవేవీ గొంతెమ్మ కోర్కెలు కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకూ అందంతా గడచిపోయిన ఓ అమృత కాలమేనని చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రను పునరావృతం చేస్తానని గట్టిగా చెబుతున్నారు. 1995 నాటి సిబిఎన్‌ను చూస్తారని ఆయనే స్వయంగా వెల్లడించారు. రాష్ట్ర పరిస్థితుల్ని గాడిలో పెట్టాలంటే ఆనాటి ఉత్సాహం, పట్టుదల, కార్యాచరణ, దృఢ సంకల్పం ప్రదర్శించాల్సిందే. అదే సమయంలో కేంద్ర %-% రాష్ట్ర సంబంధాల విషయంలో కూడా ఆనాటి చొరవ, పని జరిగే వరకు పట్టువీడని వైఖరి నేడు అవసరం. అగాధంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒడ్డున చేర్చే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అనివార్యం. ఈ పూర్వ రంగంలోనే కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన బలాన్ని అందిస్తున్న తెలుగుదేశం అధినేతకు ఇది కలిసొచ్చే అవకాశం. మొహమాటాలకు పోకుండా ప్రధాని నరేంద్రమోదీపై ఒత్తిడి తేవాల్సిందే! రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నిధులు, ప్రాజెక్టులతోపాటు అమరావతి, పోలవరాల నిర్మాణానికి నిధులుబీ రాష్ట్రంలో ప్రధాన నగరాలను హైదరాబాద్, చెన్నైలతో అనుసంధానం చేసే గ్రీన్‌ఫీల్డ్ హైవేలుబీ ఔటర్ రింగ్‌రోడ్డులుబీ బీపీసీఎల్ రిఫైనరీబీ ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్క్ మొదలైన వాటితోపాటు విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లలో ఆస్తుల పంపకానికి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాల సాధనలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. 2019-2024 మధ్య రాష్ట్రంలో ఆస్తుల కల్పన కోసం మూలధన వ్యయం జరగలేదు. సహజ వనరులను యథేచ్ఛగా కొల్లగొట్టడం వల్ల రావాల్సినంత ఆదాయం సమకూరలేదు. ప్రజాధనం కొందరు నేతల జేబుల్లోకి పోయింది. అప్పులు కొండలా పెరిగిపోయాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెలరోజులు దాటిపోయినా అప్పుల లెక్కలు తీయడానికి ఆపసోపాలు పడుతున్నదంటే %-% గత ప్రభుత్వ విచ్చలవిడితనం, బాధ్యతారాహిత్యం ఎంత తీవ్రస్థాయిలో ఉన్నదో అర్థమవుతున్నది. ఇటువంటి దుర్భర పరిస్థితుల నుంచి రాష్ట్రం బయటపడేందుకు కేంద్రం ఏ మేరకు సాయం అదించగలదన్నదే ప్రశ్న. వాస్తవానికి, దేశ ఆర్థిక ముఖ చిత్రం కూడా ఏమంత ఆశాజనకంగా లేదు. సుమారు రూ.47 లక్షల కోట్ల నుంచి 50లక్షల కోట్ల రూపాయల అంచనాతో ఈసారి కేంద్ర బడ్జెట్ ఉండే అవకాశం ఉంది. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రకారం మొత్తం రెవెన్యూలో 25శాతం మేర వడ్డీలకు, అప్పు చెల్లింపులకు పోతోంది. రెవెన్యూ లోటు 2శాతంగా ఉంటే, కోశ లోటు 5.1శాతంగా ఉంది. అయితే రెవెన్యూ ఆదాయంలో 12శాతం వార్షిక పెరుగుదల, జీడీపీ వృద్ధిరేటు 10.1శాతం పెరుగుదలను అంచనా వేస్తున్నందున%-




% ఈ ఏడాది దేశ ఆర్థిక రంగం పుంజుకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల విస్తరణ కోసం దాదాపు 1 లక్ష కోట్లు కేటాయిస్తున్నారు. ఈసారి ఈ మొత్తాన్ని పెంచి ఆంధ్రప్రదేశ్, బిహార్‌లకు ఎక్కువ నిధులు కేటాయిస్తారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అలాగే షరతులులేని దీర్ఘకాలిక రుణాల స్వీకరణలో రాష్ట్రాలకు తగిన స్వేచ్ఛ కల్పించే అవకాశం ఉంది. ఇక, ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బీఎం) చట్టం ప్రకారం రుణపరపతిని జీఎస్‌డీపీలో 3శాతం మేర రుణాలు పొందే సౌలభ్యాన్ని సవరించి రాబోయే ఐదేళ్లు 3.5శాతం మేర రుణాలు పొందే వెసులుబాటును కల్పించవచ్చు. ఈ అంశాలన్నీ రాష్ట్ర ఆర్థికస్థితిని కొంతమేర మెరుగుపర్చే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఎంపీలు మంత్రులుగా ఉండటం, పొరుగు తెలుగు రాష్ట్రం తెలంగాణతో సుహృద్భావ సంబంధాలు నెలకొల్పుకోవడం, రాష్ట్రంలో ఆదాయాన్నిచ్చే వనరులను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అమరావతి నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టడం, దుబారా అరికట్టడం... మొదలైన అంశాలతోపాటు దార్శనికత కలిగిన నాయకుడు పరిపాలకుడిగా ఉండటం ఆంధ్రప్రదేశ్‌కు కలిసొచ్చే అంశం. మొత్తం మీద కొత్త ప్రభుత్వం తొలి అడుగులు ఆశాజనకంగా పడుతున్నాయి. కేంద్ర సహకారం తోడైతే ఇక రాష్ట్రం వడివడిగా ముందుకు సాగడమే తరువాయి.

# జేసీ పవన్ కు కీలక పదవి



**అనంతపురం, జూలై :** అనంతపురం జిల్లా మొత్తంలో చక్రం తిప్పిన నాయకుడు మాజీ మంత్రి, మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి.. జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గం నుంచి 1985 నుంచి దివాకర్ రెడ్డి వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్ కుటుంబంతో విభేదాల కారణంగా 2004లో గెలిచినా ఆ సీనియర్‌కు కేబినెట్ బెర్త్ దక్కలేదు. 2009లో వైఎస్ మరణాంతరం ఆయనకు కిరణ్ కేబినెట్ బెర్త్ దక్కింది. దివాకరరెడ్డి తమ్ముడు జేసీ ప్రభాకరరెడ్డి సైతం 1987 నుంచి తాడిపత్రి చైర్మన్‌గా మూడు సార్లు గెలిచి సత్తా చాటుకున్నారు.రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ నుంచి టీడీపీలో చేరిన జేసీ సోదరులకు చంద్రబాబునాయుడు సముచిత ప్రాధాన్యత ఇచ్చారు. 2014 ఎన్నికల్లో దివాకరరెడ్డి అనంతపురం ఎంపీగా గెలిస్తే.. ప్రభాకరరెడ్డి తాడిపత్రి నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019లో ఎన్నికల్లో జేసీ దివాకర్ రెడ్డి తనయుడు జెసి పవన్ రెడ్డి అనంతపురం ఎంపీగా, జేసీ ప్రభాకర్ రెడ్డి తనయుడు అస్మిత్ రెడ్డి తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఇద్దరు ఓటమి పాలయ్యారు. అయితే జేసీ ప్రభాకరరెడ్డి 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి వైసీపీ హవాలోనూ తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికవ్వడం విశేషం.జేసీ బ్రదర్స్ ఏ పార్టీలో ఉన్నా వార స్టైల్ డిఫరెంట్‌గా వుంటుంది. సహజంగా రాజకీయ నాయకులు ఏది మాట్లాడినా చాలా జాగ్రత్తగా మాట్లాడుతారు. తమ అభిప్రాయలు డైరెక్ట్ గా ఎక్స్‌ప్రెస్ చేయరు. కాని జేసీ బ్రదర్స్ మాత్రం తన అభిప్రాయలు నిర్మొహమాటంగా చెప్పేస్తారు. దేనికి భయపడరు. కుండ బద్దలు కొట్టినట్టు మాట్లాడేస్తారు. మనస్సుకు అనిపించింది మీడియా ముందే చెప్పేస్తారు. దాంతో వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక సమస్యలు, కేసులు ఎదుర్కొన్నారు. వారి ట్రావెల్స్ బస్సులు సీజ్ చేసి వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందుకు గురి చేసింది. అయినా వారు తమ స్టైల్ మార్చుకోలేదు.ఆ క్రమంలో మొన్నటి ఎన్నికల్లో ఉమ్మడి అనంత జిల్లాల్లో టీడీపీ క్లీన్‌స్వీప్ చేసింది. జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రిలో మంచి మెజార్టీతో గెలుపొందారు. దాదాపు 27 వేల పైచిలుకు ఓట్ల తేడాతో కేతిరెడ్డి పెద్దారెడ్డిపై విజయం సాధించారు. అప్పట్లో అనంతపురం ఎంపీ స్థానం నుంచి జెసి పవన్ కుమార్ రెడ్డి పోటీ చేస్తాడని భారీ ఎత్తున టాక్ నడిచింది. దానికి తగ్గట్టుగానే పవన్ రెడ్డి కూడా మరోసారి పోటి చేసేందుకు ఆసక్తి గా ఉండడంతో ఆ యువనేతకే టికెట్ ధృతుందని జోరుగా ప్రచారం నడిచింది.కానీ చివరి నిమిషంలో సామాజిక సమీకరణలు దివాకరరెడ్డి వారసుడికి కలిసి రాలేదు. పవన్ టికెట్ త్యాగం చేసి అనంతపురం పార్లమెంట్ స్థానంలో టీడీసీ గెలుపొందడానికి కృషి చేశారు. దాంతో అనంతపురం ఎంపీగా టీడీపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ గెలుపొందారు. ఈ మెజార్టీ వెనుక జేసీ ఫ్యామిలీ పాత్ర ఉందనేది సుస్పష్టం. జిల్లాల్లో అంతటి ప్రాముఖ్యం ఉన్న కుటుంభం కావడంతో టీడిపి అధిష్టానం కూడ వారికి ఏంతో ప్రాముఖ్యాన్ని ఇస్తూ వచ్చింది. ఇక టీడిపి అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటింది. నామినేటెడ్ పోస్టుల భర్తీకి కూడా సమయం ఆసన్నమైంది.జేసీ కుటుంబానికి నామినేటెడ్ పదవులపై ఆసక్తి లేనప్పటికీ టిడిపి అధిష్టానమే వారి కుటుంబానికి ఏదో ఒక పదవి ఇవ్వాలని భావిస్తుందట. దానికి తోడు గతంలో జేసీ పవన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఇక ఈ సారి కూడా అదే ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడి పదవీ ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దానికి తోడు పవన్ రెడ్డి ఇటీవల నారా లోకేష్‌ని కలవడంతో ఆ ప్రచారం మరింత ఊపందుకుంది.తాజాగా మంగళగిరిలోని నారా లోకేష్ క్యాంప్ ఆఫీస్‌లో లోకేష్‌ని పవన్ రెడ్డి కలవడంతో ఇప్పుడు మరోసారి ఆ చర్చ తెరపైకి వచ్చింది. కచ్చితంగా జేసీ పవన్ రెడ్డికి ఏదో ఒక పదవి ఇస్తారని ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఛాన్స్ దక్కే అవకాశం ఉందంటూ జోరుగా ప్రచారం నడుస్తోంది. జేసీ పవన్ రెడ్డికి దేశంలో అనేకమంది క్రీడాకారులతో మంచి పరిచయాలు ఉండటంతో ఈ పదవిపై మరోసారి చర్చ మొదలైంది. జేసీ పవన్ రెడ్డికి క్రికెటర్లు ఎంఎస్ ధోని, సచిన్ టెండుల్కర్, బాలివుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ వంటి వీవీఐపీలతో స్నేహం ఉంది. ధోని హైదరాబాద్ ఎప్పుడు వచ్చినా కూడా జెసి పవన్ రెడ్డి ఇంట్లో బస చేస్తారు. అలాంటి పవన్ సేవలను వాడుకోవడానికి టీడీపీ ఖచ్చితంగా ఆయనకు సముచిత స్థానం కల్పిస్తుందన్న టాక్ వినిపిస్తుంది.

# అధికారం వచ్చినా... ఆనందం ఆవిరి

**విజయవాడ, జూలై :** వైఎస్ జగన్ ను అధికారంలోకి దించాలనుకున్నారు. దించేశారు. ఇందుకోసం ఏడు పదుల వయసులో ఆయన పడిన కష్టాన్ని ఎవరూ కాదనలేరు. జైల్లోకి వెళ్లారు. అయినా 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి పార్టీని తిరిగి నిలబెట్టేందుకు ఆయన చేపట్టిన ప్రతి చర్య అభినందనీయమే. ఏమాత్రం నిరాశ పడలేదు. నేతలు ఒకింత దూరంగా ఉన్నా.. క్యాడర్ వద్దకు తానే వెళ్లి వారిని యాక్టివ్ చేయగలిగారు. ఇక కూటమిగా ఏర్పాటు కావడంతో ఆయన చూపించిన సహనాన్ని ఎవరూ తోసిపుచ్చలేరు. అన్నీ భరిస్తూ... విజయం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. అనుకున్న సమయం రానే వచ్చింది. గతంలో ఎన్నడూ రానంత విజయం దక్కింది. ఎంతగా అంటే ప్రజల మూడ్ ను చూస్తుంటే టీడీపీ ఒంటరిగా పోటీ చేసినా గెలిచేదన్న లెక్కలు ఇప్పుడు వినిపిస్తున్నాయి.సరే... అదలా ఉంచితే.. ఇప్పుడు గెలిచి ముఖ్యమంత్రి పదవి చేపట్టినా చంద్రబాబు లో ఆనందం కనిపించడం లేదు. ఖజానా ఖాళీ అయింది. ఈసారి ఆయన రెండు పనులు పూర్తి చేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణాలను చేపట్టి తీరాలి. ఎందుకంటే ఈ రెండు ఆయన తన కలలు ప్రాజెక్టులుగా పదే పదే చెబుతూ వచ్చారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టును 70 శాతానికి పైగా పనులు పూర్తి చేశామని ఆయన అంటున్నారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో రెండు శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయారంటున్నారు. కానీ తీరా చూస్తే పోలవరం పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. పనులు పూర్తి కావాలంటే అధికారులు నాలుగు సీజన్లు కావాలని చెబుతున్నారు. పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి మరీ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలి. ఇక అమరావతి నిర్మాణం కూడా అంత సులువు కాదు. ఎందుకంటే భవనాలు అయితే నిర్మించవచ్చు కానీ.. దానికి రాజధానికి కావాల్సిన హంగులన్నీ తీర్చిదిద్దాలంటే వేల కోట్లు అవసరమవుతాయి. ఇవన్నీ కావాలంటే కేంద్రం సహకారం అవసరం. అది ఎంత వరకూ సాధ్యమవుతుందో చెప్పలేం. ఎందుకంటే అక్కడ ఉన్నది మోదీ. ఉత్తర



భారత రాష్ట్రాలను కాదని, ఏకపక్షంగా ఏపీకి నిధులు కుమ్మరిస్తారనుకోవడం అత్యాశే అవుతుంది. టీడీపీ మద్దతు పై కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉన్నప్పటికీ చంద్రబాబు డిమాండ్ చేసే పరిస్థితుల్లో ఉండరు. ఎందుకంటే మరోసారి మోదీతో కయ్యానికి దిగే సాహసాన్ని ఆయన చేయకపోవచ్చు. రాష్ట్ర ప్రయోజనాలకే అయినా వరసగా ఇలా కూటమిలో చేరడం, వెళ్లడం పై ప్రజల్లోనూ ఒకరకమైన వ్యతిరేకత ఎదురవుతుందన్న భావన ఆయనలో సహజంగా ఉంటుంది. అందుకే చంద్రబాబు ఇప్పటికిప్పుడు సంపదను సృష్టించే మార్గాలు లేవు. ఇచ్చిన హామీలు కూడా అమలు పర్చాల్సిన సమయం దగ్గర పడుతుంది. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు పర్చాలంటే లక్ష కోట్ల రూపాయలకు పైగానే నిధులు అవసరమవుతాయి. అలాగని అధికారంలోకి రాగానే పన్నుల భారాన్ని ప్రజలపై మోపలేని పరిస్థితి. అందుకే ఢిల్లీ వైపు చూడటం తప్ప ఇప్పుడు చంద్రబాబు వద్ద మరో ఆప్షన్ లేకుండా పోయింది. కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి నిధులు తెచ్చుకోగలిగితేనే కొంత వరకూ ఈ సమస్యల నుంచి ఆయన బయటపడతారు. అధికారంలోకి వచ్చి నెల మాత్రమే కావడంతో ఇప్పుడిప్పుడే పెద్దగా ప్రజలు కూడా పట్టించుకోరు. కానీ కాలం గడుస్తున్న కొద్దీ హామీలు అమలు చేయాలన్న వత్తిడిని చంద్రబాబు విపక్షాలు, జనం నుంచి ఎదుర్కొనక తప్పదు. అందుకే చంద్రబాబుకు ఈ ఏడాది మాత్రం పాలన కత్తిమీద సామే అవుతుందని మాత్రం చెప్పక తప్పదు.

# వైట్ పేపర్ ఎఫెక్ట్..ఢిల్లీకి ఏపీ నేతలు



**విజయవాడ, జూలై :** వైసీపీ సర్కార్ అవినీతిని చంద్రబాబు ఎండగడుతున్నారు.గత ప్రభుత్వం హయాంలో జరిగిన దోపిడీని, అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నారు. వరుసగా శ్వేత పత్రాలను విడుదల చేస్తూ..వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఇప్పటివరకు నాలుగు శ్వేత పత్రాలను విడుదల చేశారు. చివరిగా నిన్న భూదోపిడి పై విడుదల చేసిన శ్వేత పత్రంతో వైసీపీ నేతలు బెంబేలెత్తి పోతున్నారు. తమకు ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. వాటి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైసిపి హయాంలో చాలామంది కీలక నేతలపై భారీ అవినీతి ఆరోపణలు వచ్చాయి. సొంత పార్టీ శ్రేణులే వారిపై విమర్శలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. వరుసగా శ్వేత పత్రాలు విడుదల చేయడంతో.. తమపై ప్రాథమిక దర్యాప్తు చేశారని వైసీపీ నేతలు ఒక అంచనాకు వస్తున్నారు. అందుకే తమ అరెస్టులు ఉంటాయని అనుమానిస్తున్నారు. కేసులతో వెంటాడుతారని కూడా భావిస్తున్నారు. దాని నుంచి తప్పించుకోవాలంటే పార్టీ మారడం శ్రేయస్కరమని అనుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరాలని ఎక్కువ మంది ప్రయత్నిస్తున్నారు. కానీ ఇప్పటికే అటువంటి నేతలు విషయంలో చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దూకుడుగా వ్యవహరించి, అవినీతికి పాల్పడిన నేతలను పార్టీలో చేర్చుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్తారు. అన్ని జిల్లాల నాయకులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జనసేన కూడా ఈ విషయంలో ఫుల్ క్లారిటీతో ఉంది. క్షేత్రస్థాయిలో బలం పెంచుకోవాలని చూస్తోంది. అయితే అది చేరికల ద్వారా కాకుండా.. సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై పోరాటం వంటి వాటితో సాధించాలని చూస్తోంది. ఎన్నికలకు ముందు కొంతమంది జనసేన నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆ సమయంలో రకరకాల ఆరోపణలు చేశారు. పార్టీపై బురదజల్లారు. అయినా సరే ప్రజలు జనసేన ను ఆదరించారు. అత్యధిక మెజారిటీతో గెలిపించారు. పోటీ చేసిన 21 స్థానాల్లో సంపూర్ణ విజయం కట్టబెట్టారు. అందుకే ప్రజలతో మమేకమై పని చేయాలని జనసేన అధినేత పవన్ నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ నుంచి చేరికలను ప్రోత్సహించవద్దని పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వైసీపీ నుంచి ఇతర పార్టీలో చేరేందుకు సిద్ధమైన నేతలకు బిజెపి కనిపిస్తోంది. అందుకే వైసీపీ నేతలు ఢిల్లీలో వాలిపోతున్నారు. తెలిసిన నేతలను పట్టుకొని వారి సహాయంతో పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు. అయితే ఈ విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకోకపోతే.. ఆయన విడుదల చేస్తున్న శ్వేత పత్రాలకు విలువ ఉండదు. ఆ శ్వేత పత్రాలతో వైసిపి నేతల అవినీతిని బయట పెడుతున్నారు. ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలే నేరుగా ఢిల్లీకి క్యూ కడుతున్నారు. బిజెపిలో చేరేందుకు సిద్ధపడి పోతున్నారు. అయితే భాగస్వామ్య పార్టీగా తెలుగుదేశం అభిప్రాయం కొనుక్కోవాల్సిన అవసరం ఢిల్లీ పెద్దలపై ఉంది. ఈరోజు ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు అమిత్ షా తో ఇదే విషయం ప్రస్తావిస్తారని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. అవినీతిఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతల విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని,తమను సంప్రదించిన తర్వాతే పార్టీలో చేర్చుకోవాలని చంద్రబాబు ఢిల్లీ పెద్దలకు సూచించే అవకాశం ఉంది.

# విజయసాయిరెడ్డికి ఇంటి పోరేనా



**నెల్లూరు, జూలై :** పార్టీలో సాధారణ ఎంపీ, ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు ఆయన్ని టార్గెట్ చేయలేరు. ఒకవేళ అలాంటి వారు చేసినా.. వారి వెనక ఎవరిదో పెద్ద హస్తమే ఉంటుంది. అయితే.. ఇప్పుడే కాదు.. గతంలో కూడా ఓసారి విజయసాయి రెడ్డిని జగన్ పక్కన పెట్టారనే వార్తలు వచ్చాయి. వార్తలు మాత్రమే కాదు.. అప్పట్లో పార్టీలో విజయసాయిరెడ్డి ప్రియారిటీ చూస్తే అదే అనిపిస్తోంది. పార్టీ ఉత్తరాంధ్ర బాధ్యతల నుంచి ఆయన్ని తప్పించారు. ఆ బాధ్యతలను వైవీ సుబ్బారెడ్డికి ఇచ్చారు. ఇదంతా సజ్జల చేయించారనే అనుమానాలు కూడా అప్పట్లో వచ్చాయి. అంతేకాదు. పార్టీలో ప్రియారిటీ తగ్గిందని గ్రహించి విజయసాయిరెడ్డి కూడా తన వైఖరి మార్చుకున్నారని చాలా మంది చెప్పారు.చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా ట్విట్టర్‌లో టీడీపీపై, చంద్రబాబుపై విరుచుకుపడిన విజయసాయి రెడ్డి ఆ మధ్య సైలెంట్ అయ్యారు. తన విమర్శల పదును తగ్గించారు. గత ప్రభుత్వాన్ని ప్రశంసించడం తప్పా.. పెద్ద ప్రతిపక్షాలపై విమర్శల జోలికి వెళ్లలేదు. తన పరిధిలో ఉన్న పని తాను చేసుకుంటూ పోయేవారు. అయితే.. ఎన్నికలు దగ్గరపడేసరికి మరోసారి జగన్.. విజయసాయిరెడ్డికి ప్రాధాన్యత ఇచ్చినట్టు కనిపించారు. కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల బాధ్యతలు ఆయనకే ఇచ్చారు. దీంతో మళ్లీ యాక్టివ్ అయ్యారు విజయసాయిరెడ్డి. అయితే.. అప్పుడు కూడా విజయసాయిరెడ్డపై సజ్జల రామకృష్ణారెడి కుట్రలు చేశారని అనుమానాలు ఉన్నాయి.నెల్లూరు జిల్లాలో వైసీపీ నేతలంతా ఖాళీ అయిపోయారు. అసలు పోటీ చేయడానికి కూడా ఎవరూ లేరు. అలాంటి టైంలో నెల్లూరు ఎంపీగా జగన్ విజయసాయిరెడ్డి పేరు ప్రతిపాదించారు. గెలిచే అవకాశం లేనపుడు ఆయన పేరు తెరపైకి తీసుకొని రావడం నిజంగా ఆయనను రాజకీయంగా తొక్కేడమేనని చాలా మంది అన్నారు. ఈ ప్రతిపాదన వెనుక సజ్జల ఉన్నారన అప్పుడు టాక్ నడించింది. ఎట్టకేలకు విజయసాయిరెడ్డే స్వయంగా తనపై వైసీపీ నేతలు కూడా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. దీంతో.. ఇప్పుడు మరోసారి సజ్జల వైపే అందరి చూపు పడింది.విజయసాయిరెడ్డి మరో విషయం కూడా చెప్పారు. తన సొంతంగా ఓ ఛానెల్ పెడుతున్నానని ఆయన అన్నారు. రెండేళ్ల క్రితమే పెట్టాలనుకున్నానని.. జగన్ వద్దని చెప్పడంతో ఆగిపోయానని చెప్పారు. ఇక్కడే మరో అనుమానానికి కూడా తావిస్తుంది. తమకు అనుకూలంగా ఓ ఛానెల్ వస్తుందంటే జగన్ ఎందుకు వద్దనుకున్నారు? అనేది ప్రశ్న. విజయసాయిరెడ్డిని ఎందుకు అడ్డుకున్నారు అనే అనుమానాలు వస్తున్నాయి. రెండేళ్ల క్రితం అంటే.. వైసీపీలో విజయసాయిరెడ్డి ప్రియారిటి తగ్గిందనే ప్రచారం జరుగుతున్నప్పటి మాట. అంటే.. ప్రియారిటీ తగ్గింది కాబట్టే విజయసాయిరెడ్డి సొంతగా ఛానెల్ పెట్టి తనేంటో చూపించాలి అనుకున్నారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి ఛానెల్ పెడితే.. తనకు ఇబ్బంది అవుతుందని జగన్ భావించి ఉంటారు. అందుకే వద్దని అని ఉంటారని ఇప్పుడు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి విజయసాయిరెడ్డి పెట్టిన ఒక ప్రెస్ మీట్ ఎన్నో సంచలనాలకు దారి తీసింది.

# ఇంకా కోలుకోని వైసీపీ



**తిరుపతి, జూలై :** త్తూరు జిల్లా ఒకప్పుడు వైసీపీకి కంచుకోట. ఉమ్మడి జిల్లాలో మొత్తం 14 నియోజకవర్గాలు ఉంటే 2014 ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకున్న వైసీపీ.. 2019లో తన బలాన్ని ఏకంగా 13 స్థానాలకు పెంచుకుంది. ఇక తాజా ఎన్నికల్లో సీన్ రివర్స్ అయ్యింది. ఒక స్థానం నుంచి ఏకంగా 12 స్థానాలను గెలుచుకుని రికార్డు సృష్టించింది టీడీపీ. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా అయినా.. స్థానిక పరిస్థితులు, సామాజిక లెక్కలతో వైసీపీయే ఆధిపత్యం చలాయించేది. కానీ, రాష్ట్రవ్యాప్తంగా వీచిన ఎదురుగాలికి.. చంద్రబాబు హవా కూడా తోడు కావడంతో వైసీపీ రెండు స్థానాలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పుంగనూరు నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి నుంచి ఆయన సోదరుడు ద్వారక నాథరెడ్డి మాత్రమే విజయం సాధించారు. ఓడిపోయిన 12 మందిలో ఒకరిద్దరు తప్ప మిగిలిన నేతలు అంతా ఫలితాల విడుదల తర్వాత పత్తా లేకుండా పోవడం చర్చనీయాంశమవుతోంది.మాజీ సీఎం వైయస్ జగన్‌కు సన్నిహితులుగా ముద్రపడ్డ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ఈ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకున్నారు. వారి స్థానంలో వారసులను రాజకీయ అరంగేట్రం చేయించారు. వారిద్దరు ఓటమి చెందడంతో మళ్లీ నియోజకవర్గాల బాధ్యతలను మాజీ ఎమ్మెల్యేలు తీసుకున్నారు. చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మళ్లీ యాక్టివ్ అవ్వగా, భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ రెడ్డి మాత్రం ఓటమి బాధ నుంచి ఇంకా తేరుకోలేదు. టీటీడీ చైర్మన్ పదవికి కరుణాకర్ రెడ్డి, తిరుపతి డిప్యూటీ మేయర్ పదవికి అభినయ్ రెడ్డి రాజీనామా చేశారు. ఇక శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జాడ తెలియడం లేదని కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓటమి తర్వాత ఆయన పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారని చెబుతున్నారు.చిత్తూరు వైసీపీలో ఎందరో కీలక నేతలు ఉండగా, ఓటమి అందరినీ కోలుకోలేని దెబ్బతీసింది. ఫైర్‌బ్రాండ్ లీడర్‌గా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న మాజీ మంత్రి రోజా నగరిలో ఎదురైన పరాభవంతో బయటకు రావడం లేదు. నగరిలో ఇంటికే పరిమితమైన రోజా మీడియా కంటపడకుండా తిరుగుతున్నారు. పార్టీ కార్యకర్తలతోనూ ఆమె మాట్లాడటం లేదు. అదేవిధంగా గంగాధర నెల్లూరులో పోటీ చేసిన మాజీ మంత్రి నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి కూడా ఇంటికి పరిమితమయ్యారు. ఐదేళ్లపాటు మంత్రిగా పనిచేసిన నారాయణస్వామి? తన కుమార్తె ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఫలితాల తర్వాత కుటుంబ సభ్యులతోనే ఆయన గడుపుతున్నారుఇక సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని చిత్తూరు అసెంబ్లీ టికెట్ దక్కించుకున్న విజయానంద రెడ్డి.. ఫలితాల విడుదల తర్వాత పత్తా లేకుండా పోయారు. సొంత పార్టీ కార్యకర్తలకు కూడా ఆయన అందుబాటులోకి రావడం లేదు. ఇదే విధంగా మరో సిట్టింగ్ ఎమ్మెల్యే టికెట్‌కు ఎసరు పెట్టిన మదనపల్లి నేత నిస్సార్ అహ్మద్ కూటా ఓటమిని తట్టుకోలేకపోతున్నారు.

# విశాఖ ఫైల్స్.. ఎవరి కొంప ముంచుతుందో

**విశాఖపట్టణం, జూలై :** విశాఖ ఫైల్స్ తయారవుతోంది. కశ్మీర్ ఫైల్స్ సినీ రంగంలో పెను సంచలనం సృష్టిస్తే? విశాఖ ఫైల్స్ విడుదలకు ముందే పొలిటికల్ సర్కిల్స్‌ను కుదిపేస్తోంది. రాజకీయ రంగం స్థలంపై ఆవిష్కరణకు సిద్ధమవుతున్న విశాఖ ఫైల్స్ సినిమా అనుకుంటే మీరు పొరబడినట్లే?. విశాఖ కేంద్రంగా గత ఐదేళ్లుగా చోటుచేసుకున్న భూ దందాలపై టీడీపీ ఎక్కు పెట్టిన అస్త్రమే విశాఖ ఫైల్స్. సినిమాల్లో హీరోలు ఉంటారు.. విలన్స్ ఉంటారు? కానీ ఏపీ రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్న విశాఖ ఫైల్స్‌లో విలన్ క్యారెక్టర్లే ఎక్కువగా ఉంటారని చెబుతోంది అధికార టీడీపీ? గత ఐదేళ్లలో విశాఖ కేంద్రంగా చోటు చేసుకున్న భూ ఆక్రమణలు, ఇతర దందాలను బయటపెట్టేందుకు విశాఖ ఫైల్స్ తయారు చేస్తున్నట్లు టీడీపీ ప్రకటించడం రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. ఈ పొలిటికల్ ఫైల్స్‌లో ఏం ఉంటుంది? ఎవరిని టార్గెట్ చేస్తుందనేది రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖలో విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని టీడీపీ ఆరోపిస్తోంది. వైసీపీ అధికారంలో ఉండగా ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఎన్నో పోరాటాలు చేసింది టీడీపీ.. జనసేనాని పవన్ కూడా అప్పట్లో విశాఖలో భూదందాలపై పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఐతే ప్రతిపక్షంగా టీడీపీ, జనసేన ఎంత గొంతు చించుకున్నా? గత ప్రభుత్వం చలించలేదు. విశాఖ భూ దందాల్లో వైసీపీ ముఖ్య నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులపై ఆరోపణలు రావడంతో గత పాలకులు అస్సలు పట్టించుకోలేదని అప్పట్లో ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఐతే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేతులు మారడంతో విశాఖ భూములపై ఫోకస్ చేసింది ప్రభుత్వం. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడటం.. ఈ మూడు పార్టీలూ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటంతో విశాఖ భూముల దందాపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. అక్రమాలకు పాల్పడిన నేతలపై చర్యలు తీసుకునేలా? విశాఖ ఫైల్స్ సిద్ధం చేస్తోంది.గత వారం విశాఖ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. విశాఖ ఫైల్స్‌ను రూపొందించాలని మాజీ మంత్రి గంటాను ఆదేశించారు. సీఎం సూచనలతో రంగంలోకి దిగిన గంటా? త్వరలో విశాఖ ఫైల్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు. గత నెలలో రుషికొండ రహస్యాలను ఛేదించిన గంటాకు ప్రత్యేకంగా ఈ పని అప్పగించడమే రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. గత ప్రభుత్వంలో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను సామాన్యులు ఎవరూ చూడలేకపోయారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సెక్యూరిటీని ఛేదించుకుని వెళ్లిన గంటా? రుషికొండ రహస్య భవనాలను మీడియాకు చూపించడం ద్వారా? వైసీపీని ఆత్మరక్షణలోకి నెట్టేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు భూ దందా బాగోతం బయటపెట్టే పనిని గంటాకే అప్పగించారు చంద్రబాబు..ఇక అధినేత ఆదేశాలతో రంగంలోకి దిగిన గంటా? విశాఖలో అక్రమ భూ భాగోతాలను బటయకు తీస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర వైసీపీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించిన ఆ పార్టీ సీనియర్ నేతలతోపాటు? మాజీ ప్రజాప్రతినిధులపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తున్నట్లు సమాచారం. భోగాపురం ఎయిర్‌పోర్టు చుట్టుపక్కల ఉన్న అసైన్డ్ భూములతోపాటు విశాఖ నగరంలోని ఖరీదైన ప్రాంతంలోని దసపల్లా, ఎన్‌సీసీ, హయగ్రీవ ప్రాజెక్టు భూములు?. వైసీపీ నేతల పరమైన వైనాన్ని బయటపెట్టనున్నట్లు టీడీపీ చెబుతోంది. ఈ భూ దందాలపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదులు అందినా, గతంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ప్రభుత్వం ఈ వ్యవహారంపై సీరియస్‌గా ఉండటంతో ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందోనని టెన్షన్ కనిపిస్తోంది.వైసీపీ బడా లీడర్లపైనే ఎక్కువగా ఆరోపణలు ఉండటంతో పార్టీకి మరింత డ్యామేజ్ జరిగే ప్రమాదం ఉందని ఆ పార్టీ క్యాడర్‌లో ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు భూములు, గనుల వ్యవహారాలపై శ్వేతప్రతం విడుదల చేసిన సీఎం చంద్రబాబు.. విశాఖ భూ అక్రమాలను ప్రత్యేకంగా ప్రస్తావించడం వైసీపీ నేతలను మరింత టెన్షన్‌కు గురిచేస్తోంది. మొత్తానికి టీడీపీ ఆధ్వర్యంలో వస్తున్న విశాఖ ఫైల్స్ ఎవరి కొంప ముంచుతుందనేదే పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది.ల

# బదిలీలు... పైరవీలు




**అదిలాబాద్, జూలై :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీ ప్రక్రియ మొదలుకావడంతో అంతేస్థాయిలో పైరవీలు జోరందుకున్నాయి. మరో మూడు రోజుల్లో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ రానుండడంతో తాము కోరుకున్న చోటుకు ట్రాన్స్‌ఫర్ అయ్యేందుకు ఆఫీసర్లు, ఉద్యోగులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వివిధ డిపార్ట్‌మెంట్లలో దీర్ఘకాలంగా పాతుకుపోయిన మరికొందరు అక్కడి నుంచి కదలడానికి కూడా ఇష్టపడడం లేదు. ఈ క్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులను, ప్రజాప్రతిధులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రదక్షిణలు చేస్తున్నారు. 'సార్.. మీరు చెప్పినట్టు వింటాం... మీకు అనుకూలంగా పనిచేస్తాం' అంటూ ఇప్పటికే కొంతమంది పైరవీ లెటర్లు సంపాదించినట్టు సమాచారం. రాష్ట్రంలో ఉద్యోగుల సాధారణ బదిలీలపై ఐదేండ్లుగా కొనసాగుతున్న నిషేధాన్ని ఇటీవల ప్రభుత్వం ఎత్తి వేసింది. ఈ నెల 5 నుంచి 20లోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. షెడ్యూల్ ప్రకారం 5 నుంచి 8 వరకు బదిలీలకు అర్హులను, కేటగిరీల వారీగా ఖాళీలను ప్రకటించారు. 9 నుంచి 12 వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు తీసుకున్నారు. 13 నుంచి 18 వరకు అప్లికేషన్లను పరిశీలించి మాస్టర్ లిస్ట్‌ను తయారు చేస్తారు. 19, 20 తేదీల్లో ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు జారీ కానున్నాయి. బదిలీ అయిన ఉద్యోగులు మూడు రోజుల్లో ప్రస్తుత స్థానాల నుంచి రిలీవ్ అయి కొత్త పోస్టింగ్‌లో చేరాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లాలు, జోన్లు, మల్టీజోన్లు, రాష్ట్ర స్థాయి కేడర్లకు సంబంధించిన కసరత్తు జరుగుతోంది. అటెండర్లు, రికార్డ్ అసిస్టెంట్లు, టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్లు జిల్లా పరిధిలో బదిలీ కానున్నారు. జోన్ పరిధిలో సీనియర్ అసిస్టెంట్లు, డిప్యూటీ తహసీల్దార్లు, గ్రేడ్ 1, 2, 3 పంచాయతీ సెక్రటరీలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెన్నీషియన్లు, వెటర్నరీ అసిస్టెంట్లు జోన్ పరిధిలోని జిల్లాలకు బదిలీ కానున్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, ఏటీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ సివిల్ సర్జన్లు మల్టీ జోన్ పరిధిలోకి వస్తారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా అధికారులతో పాటు సివిల్ సర్జన్లు, డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాళ్లు బదిలీ అయ్యే అవకాశం ఉంది.ఆయా డిపార్ట్‌మెంట్లలో 40 శాతం మంది ఆఫీసర్లు, ఉద్యోగులు మాత్రమే ట్రాన్స్‌ఫర్ కానున్నారు. ఒక స్థానంలో నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని తప్పనిసరిగా ట్రాన్స్‌ఫర్ చేయాలన్న ఆదేశాలు ఉన్నాయి. రెండేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు కోరుకున్న చోట ఖాళీలుంటే బదిలీ చేయవచ్చు. అయితే 40 శాతం బదిలీలను ఆసరాగా చేసుకొని కొంతమంది అధికారులు, సిబ్బంది తాము కోరుకున్న చోటుకు ట్రాన్స్‌ఫర్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జోన్, మల్టీ జోన్ పరిధిలో సొంత ప్రాంతాలకు దూరంగా పనిచేస్తున్న వారు తమ స్వస్థలాలకు దగ్గరగా వెళ్లాలని కోరుకుంటున్నారు. ఆర్థిక లావాదేవీలు, ఆదాయం వచ్చే శాఖల్లో పనిచేస్తున్న మరికొందరు మాత్రం ప్రస్తుత స్థానాల నుంచి కదలడానికి ససేమిరా అంటున్నారు. కోరుకున్న స్థానాలకు బదిలీ అయ్యేందుకు కొంతమంది అధికారులు, ఉద్యోగులు జోరుగా పైరవీలు సాగిస్తున్నారు. ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు రావడానికి మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉండడంతో తమకు అనుకూలమైన పోస్టింగ్ సాధించుకునేందుకు ఉన్నతాధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్నికలతో సంబంధం ఉన్న శాఖల్లో పని చేస్తున్నవారు ఇప్పటికే ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. వారిలో కొందరు పాత స్థానాలకు రావడానికి ట్రై చేస్తున్నారు. మరికొందరు బదిలీలను తప్పించుకునేందుకు ఇతర శాఖల్లోకి డిప్యూటేషన్‌పై వెళ్లారు. అటెండర్ నుంచి అధికారి వరకు ఒకే జిల్లాలో పనిచేస్తున్న వారు చాలామంది ఉన్నారు. ఇలాంటి వారందరికీ ట్రాన్స్‌ఫర్లు తప్పనిసరి కావడంతో టెన్షన్ పడుతున్నారు. కొంతమంది బదిలీలను తప్పించుకోవడానికి దారులు వెతుకుతున్నారు.

# రేషన్ కార్డులకు రుణమాఫీకి లింకా

**హైదరాబాద్, జూలై :** రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయలేదు. కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం ఇవ్వలేదు. దీంతో సుమారు 10-12 లక్షల మంది కొత్త రేషన్‌కార్డులు, మార్పుల కోసం ఎదురు చూస్తున్నారు. రేషన్‌కార్డులకు సంబంధించి రాష్ట్రంలో పరిస్థితి ఈ విధంగా ఉంటే ప్రభుత్వం మాత్రం రుణమాఫీకి రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో లక్షల మంది అర్హులు కూడా రుణమాఫీకి అనర్హులుగా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడింది. కుటుంబం యూనిట్‌గా రుణమాఫీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. రేషన్‌కార్డు ఆధారంగా కుటుంబసభ్యులను గుర్తించాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల తెల్లరేషన్‌కార్డులు ఉండగా ఇందులో 2.81 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. అయితే కొన్నేండ్లుగా రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. అదేవిధంగా కుటుంబ సభ్యులను చేర్చడం, తొలగించే అవకాశం కూడా లేకుండా పోయింది. దీంతో కొత్తగా పెండ్లి అయినవారు, కుటుంబం నుంచి వేరుపడినవారు కొత్త కార్డులు, మార్పుల కోసం ఎదురుచూస్తున్నారు. వీళ్లకు గతంలో అవకాశం లేకపోవడం, ఇప్పుడు కూడా అవకాశం రాకపోవడంతో అర్హులైనప్పటికీ రేషన్‌కార్డు దక్కలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ప్రభుత్వం రుణమాఫీకి రేషన్‌కార్డు లింకు చేయడంతో వారంతా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కొత్త రేషన్‌కార్డు లేకపోవడంతో అర్హత ఉన్నప్పటికీ రుణమాఫీ



పొందలేకపోతున్నారు.వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు అన్ని పథకాలకు రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకొని అమలు చేస్తున్నది. దీనిపై గతంలోనే విమర్శలొచ్చాయి. కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకుండా పథకాలకు రేషన్‌కార్డును లింకు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో ప్రభుత్వం త్వరలోనే కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. కానీ, అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా కొత్త కార్డుల జారీకి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు కూడా కొత్త కార్డులు జారీ లేకుండా రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించి రేషన్‌కార్డును లింకు పెట్టింది. ఈ నేపథ్యంలో కొత్త కార్డులు ఇవ్వకుండా రుణమాఫీకి రేషన్‌కార్డును ఏవిధంగా లింకు చేస్తారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

# గొర్రెల స్కామ్ లో కేటీఆర్ పీఏ



**కరీంనగర్, జూలై :** బీఆర్ఎస్ హయాంలో జరిగిన స్కాములపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. వాటిలో ముఖ్యంగా గొర్రెల స్కాంపై ఏసీబీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతి లింక్స్ బయటకు వచ్చినట్టు సమాచారం. 700 కోట్ల స్కాంలో తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా ఎక్కడ దొరికితే అక్కడ దోచేశారు. మంత్రి తలసాని ఓఎస్డీ కళ్యాణ్ కుమార్, సీఈఓ రాంచందర్ అరెస్ట్ తర్వాత కొత్త పేర్లు తెరపైకి వస్తున్నాయి. అందుకు కళ్యాణ్ కుమార్ డేటా లిస్టులో తిరుపతి పేరు ఉండటం కేటీఆర్ వర్గాన్ని కలవరపెడుతోందిసిరిసిల్ల జిల్లాకు చెందిన రాజు అనే కాంట్రాక్టర్‌కి అప్పగించడంలో తిరుపతి పాత్ర చాలా ఉందని ఏసీబీ అధికారులు డేటా సేకరించారు. అయితే, డబ్బులు ఎంత చేతులు మారాయి. ఒక్క సిరిసిల్లలోనే వేలు పెట్టాడా? తన సొంత జిల్లా అయిన జగిత్యాలలో కూడా స్కాంకు సహకరించాడా అనేది అధికారులు ఆరా తీస్తున్నారు. మొత్తం కోటి రూపాయలకు పైగా అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే, ఆ లబ్ధిదారుల వివరాలు, అడ్రస్, ఫోన్ నెంబర్స్‌తో పాటు బ్యాంకు ఖాతాలను పరిశీలిస్తున్నారు. జిల్లాల వారీగా లబ్ధిదారులకు అమ్మిన యజమానుల డేటాలో డబ్బులు ఎలా చేరాయి. మళ్లీ వీరి ఖాతాలోకి ఎలా వచ్చాయో పూర్తి వివరాలు ఉన్నట్లు సమాచారం. గొర్రెల కాంట్రాక్టర్ రాజు నుంచి ఇతనికి డబ్బులు చేరిన విషయాన్ని గుర్తించినట్లు తెలుస్తోంది.కేటీఆర్‌కు అన్నీ తానై చూసుకునే తిరుపతికి చివాట్లు పెట్టినట్లు అత్యంత సన్నిహితులు చెబుతున్నారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు తనకు తెలియకుండా ఇంకా ఏం చేశారోనని అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. గొర్రెల స్కాంలో డబ్బులు తినడంపై తనకు చెడ్డపేరు వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. గతంలో గ్రూప్ 1 లీకేజీ విషయంలో తిరుపతి తీరుపై అనుమానాలు ఉన్నాయి. అప్పుడు వాళ్ల ప్రభుత్వమే ఉండటంతో కప్పిపుచ్చుకున్నారని, ఇప్పుడు ఒక్క కేసులో నిందితుడిగా మారితే తవ్వేకొద్దీ అక్రమాలు, అవినీతి బయటపడే అవకాశాలు ఉన్నాయంటున్నారు.కేటీఆర్ పేరు చెబుతూ గతంలో ఓఎస్డీ మహేందర్ రెడ్డి అధికారులపై పెత్తనం చెలాయించారు. ఫైల్స్ క్లియరెన్స్‌కి ఓ లెక్క ఉండేదని చెబుతుంటారు. కంఫర్డ్ ఐఏఎస్ ఇంటర్వ్యూల ఫైల్‌లో కూడా ఇన్వాల్ అయి ఆయన పాత్ర ఏంటో నిరుపించుకున్నారు. ఇప్పుడు తిరుపతి కూడా స్కాముల్లో ఇరుక్కుంటాడని తెలుస్తుండటంతో కేటీఆర్ జాగ్రత్తలు తీసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం.

# మెట్రో ప్లాన్‌రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలకు రెక్కలు



**హైదరాబాద్, జూలై :** ఎల్బీనగర్-హయత్‌నగర్ మెట్రో కల.. త్వరలోనే సాకారం కానుంది. మరోవైపు హయత్‌నగర్ మెట్రో ప్లాన్‌తో.. రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. తొలుత ఐటీ కంపెనీల రాకతో భూముల విలువ అమాంతం పెరిగింది. ఇక రీజినల్ రింగ్ రోడ్డు వల్ల జిల్లాలో భూములు బంగారం అవుతాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అయితే ఎక్కడా లేనివిధంగా 100 కోట్ల రూపాయలు పలుకుతున్న భూమి కేవలం ఈ జిల్లాలోనే ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.హయత్ నగర్‌కు మెట్రోతో.. రంగారెడ్డి జిల్లాకు మహార్దశ పట్టబోతోంది. మెట్రో రైలు విస్తరణకు సంబంధించి అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి. సైబరాబాద్‌ను న్యూయార్క్‌తో పోటీపడేలా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే శివారు ప్రాంతాల్లో ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇక ప్రఖ్యాతిగాంచిన రామోజీ ఫిలింసిటీ సైతం ఇక్కడే ఉండటంతో పర్యాటకులకు, సినిమా వాళ్లకు మెట్రో ఎంతో ఉపయోగపడుతుంది. రాచకొండ ప్రాంతాన్ని అద్భుతమైన ఫిలిం ఇండస్ట్రీగా మారుస్తామని సీఎం హామీ ఇచ్చారు.హయత్‌నగర్ మెట్రో ప్లాన్ ఎప్పటి నుంచో ఉంది. ఎల్బీనగర్ వరకే మెట్రో ఉండటంతో అక్కడి నుంచి వెళ్లాలంటే ట్రాఫిక్ కష్టాలు దారుణంగా ఉన్నాయి. ఎందుకంటే.. మెట్రో దిగాక బస్సు ఎక్కాలంటే చాలా దూరం నడిచి ముందుకు రావాల్సి వస్తోంది. అంతేకాకుండా 4 రోడ్ల కూడలి వల్ల వాహనాల రద్దీతో నడిచి వెళ్లాలంటే కష్టంగా ఉంటోంది. అందులోనూ హయత్‌నగర్‌లో మధ్యతరగతి వాళ్లు, కూలీ పనులకు వెళ్లేవాళ్లు ఉండేందుకు అనువుగా ఉంటుంది. సో చాలా మంది అక్కడి నుంచే సిటీకి వెళ్తుంటారు. ఒక్కోసారి ఆటోలు, బస్సులు అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారు. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకున్న రేవంత్ సర్కార్ వీలైనంత త్వరగానే మెట్రో పూర్తి చేసేలా ప్లాన్ చేస్తోంది.

# చేయి పట్టుకోనేందుకు మరో పదిమంది రెడీ



**హైదరాబాద్, జూలై :** పదేళ్ల పాటు గులాబీ పార్టీకి కంచుకోటగా ఉన్న ఆ జిల్లా ఇప్పుడు ఖాళీ అవుతోంది. కనీసం జెండా మోసే నాయకుడు లేరన్నట్లుగా పరిస్థితి మారింది. ఇప్పటికే ఓ ఓం హస్తం గూటికి చేరగా.. మరో 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. అదే జరిగితే పార్టీ పరిస్థితి ఏంటని గులాబీనేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా పదేళ్లుగా ఃఖీకు కంచుకోటగా ఉండేది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోక వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. ఉద్యమపార్టీగా, తెలంగాణ సాధించిన పార్టీ అని చెప్పుకున్న ఃఖీ నేతలు.. పదేళ్లు అధికారంలో తిరుగులేని విధంగా తమ హవా సాగించారు. గులాబీ జెండాను రెపరెపలాడించిన బీఆర్ఎస్ పరిస్థితి గద్వాల జిల్లాలో అగమ్యగోచరంగా మారింది. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 12 కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంటే రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. అలంపూర్ నుంచి ఎలాంటి గుర్తింపు లేని ఃఖీ అభ్యర్థి విజయుడి విజయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.గద్వాల నుంచి బీఆర్ఎస్ ఓంగా విజయం సాధించిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇటీవల తన గురువు అయిన మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక.. పార్టీ బాధ్యతలు మోయాల్సిన అలంపూర్ నుంచి బీఆర్ఎస్ ఎంఎల్ఏగా విజయం సాధించిన విజయుడు, ఎంఎల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కూడా త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే జరిగితే జోగులాంబ గద్వాల జిల్లాలో కారు పార్టీ పూర్తిగా ఖాళీ అయినట్లే. .దీనితో జిల్లాలో బీఆర్ఎస్ జెండా మోసే నాయకుడేవరనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి.అలంపూర్ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ పార్టీల కన్నా వ్యక్తుల ప్రభావమే ఎక్కువ. ఆ వ్యక్తులు ఎటు వైపు మొగ్గు చూపితే ఆ పార్టీలదే విజయం. ఇప్పుడు పరిస్తితులు పూర్తిగా మారిపోతున్నాయట. తాజా రాజకీయాల నేపథ్యంలో అన్ని మండలాల్లోనూ ఃఖీలో కొనసాగుతున్న నేతలంతా ఇప్పుడు అయోమయంలో పడ్డారట. పార్టీపై పట్టు ఉన్నవారంతా వెళ్లిపోతే తమ పరిస్థితి ఏంటనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం, మాజీ ఎంపీ మంద జగన్నాథంతో పాటు అలంపూర్ ఎంఎల్ఏ టికెట్ కోసం చివరి వరకూ ప్రయత్నించిన మాజీ ఎంఎల్ఏ అబ్రహం కాంగ్రెస్ గూటికి చేరారు. తరువాత జరిగిన పరిణామాల్లో మంద జగన్నాథం.. ాఖ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. మరోవైపు.. మాజీ ఎంఎల్ఏ అబ్రహం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ఖీ ప్రవీణ్ కుమార్ బీఎస్పీకి రాజీనామా చేసి.. ఃఖీలో చేరి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు చల్లా విజయుడు పార్టీ మారితే నియోజకవర్గ బరువు బాధ్యతలవప.. ఖీ ప్రవీణ్ కుమార్ తీసుకుంటారా..

# కౌన్సిల్ భేటీ.. వ్యూహాలు, ప్రతి వ్యూహాలు




**హైదరాబాద్, జూలై :** జీహెచ్ఎంసీ పాలకమండలి ఈ నెల 6న నిర్వహించనున్న సమావేశానికి సంబంధించిన అధికార, విపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్లు వ్యూహం, ప్రతి వ్యూహాలు రచిస్తున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ అయిన కాంగ్రెస్‌కు కౌన్సిల్‌లో కేవలం 12 మంది కార్పొరేటర్లే ఉన్నా, అధికార పార్టీని, అధికారులను పలు అంశాల్లో నిలదీసి ఇరకాటంలో పెట్టేందుకు విపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల కార్పొరేటర్లు వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి ఇప్పటికే 148 ప్రశ్నలు కార్పొరేటర్ల నుంచి రాగా, కేవలం 25 ప్రశ్నలను మాత్రమే సభలో ప్రస్తావించేందుకు మేయర్ గద్వాల విజయలక్ష్మి ఎంపిక చేసినట్లు సమాచారం.ముఖ్యంగా విపక్షాలకు చెందిన కార్పొరేటర్లు వర్షం సహాయక చర్యలు, కుక్కలు, దోమల బెడద, సీజనల్ వ్యాధులు, జీహెచ్ఎంసీ అప్పులు, ఆర్థిక సంక్షోభంతో పాటు ట్యాక్స్ కలెక్షన్, టౌన్‌ప్లానింగ్ వంటి అంశాలపై అధికారులను నిలదీసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. బీజేపీ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి, నిధుల కేటాయింపుపై నిలదీసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పాతబస్తీలోని పలు సమస్యలతో పాటు కార్పొరేటర్ల బడ్జెట్‌పై మజ్లిస్ ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. శానిటేషన్, నాలాల పూడికతీత, దోమల నివారణ వంటి అంశాలపై అధికారుల పనితీరును కౌన్సిల్ సమావేశంలో ఎకరవుపెట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీనికి తోడు కొందరు బీజేపీ కార్పొరేటర్లు సర్కారు జీహెచ్ఎంసీకి చెల్లించాల్సిన ప్రొఫెషనల్ ట్యాక్స్, ప్రాపర్టీ ట్యాక్స్, మ్యుటేషన్, స్టాంప్స్, డ్యూటీ నిధుల కేటాయింపునకు సంబంధించిన ఇప్పటికే ప్రశ్నలు సమర్పించినట్లు తెలిసింది. తమ ప్రశ్నలు కౌన్సిల్‌లో ప్రస్తావించకుంటే నిరసన వ్యక్తం చేయాలని విపక్షాలకు చెందిన కొందరు కార్పొరేటర్లు భావిస్తున్నట్లు సమాచారం.ఇతర ప్రభుత్వ శాఖల నుంచి జీహెచ్ఎంసీలోకి డిప్యూటేషన్లపై వచ్చి, గడువు ముగిసినా, సీట్లు వదలని అధికారుల పనితీరుపై అధికార, విపక్షాలకు చెందిన పలువురు కార్పొరేటర్లు గుర్రుతో ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఫోన్లు చేసినా, రెస్పాన్స్ కాని అధికారులపై కౌన్సిల్‌లో నిలదీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ప్రజాప్రతినిధులు ఫోన్లు చేసినా, రెస్పాన్స్ కాని అధికారుల నుంచి జీహెచ్ఎంసీ ఫోన్లు వెనక్కి తీసుకోవాలని, దీంతో కనీసం జీహెచ్ఎంసీపై సెల్‌ఫోన్ బిల్లుల భారమైన తగ్గుతుందని పలువురు కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశంలో డిమాండ్ చేసే అవకాశం సైతం లేకపోలేదు. దీనికి తోడు గత కౌన్సిల్ సమావేశంలో అడ్వర్‌టైజ్‌మెంట్లు, శానిటేషన్‌లలో జరిగిన పలు అక్రమాలపై విచారణ జరిపేందుకు కార్పొరేటర్లతో నియమించిన కమిటీ విచారణపై పలు విపక్షాలు ప్రశ్నించేందుకు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం.

# ఫైవ్ స్టార్ ను తలపిస్తున్న రైల్వే స్టేషన్




**హైదరాబాద్, జూలై :** ఇండియన్ రైల్వే దేశానికే తలమానికంగా నిలిచే సంస్థ. సామాన్యులకు తక్కువ ధరలోనే గమ్యస్థానానికి చేర్చే రైల్వే రవాణా మన జీవన విధానంలో ఓ భాగమైపోయింది. ప్రయాణికులను సకాలంలో గమ్యస్థానానికి చేరుస్తూ సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. విశ్వనగరంగా పేరుగొంచిన హైదరాబాద్ నగరంలో మరో సరికొత్త ప్రాజెక్టు రూపుదాల్చబోతోంది. ఆ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే భాగ్యనగర వాసులకు నిజంగా పండుగే. అదే చర్లపల్లి రైల్వే టెర్మినల్..అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక సౌకర్యాలతో దేశంలోని ఎయిర్ పోర్టులకు ఏ విధంగా తీసిపోని విధంగా నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమయింది.చర్లపల్లి టెర్మినల్ తో సికింద్రాబాద్, కాచిగూడ , నాంపల్లి స్టేషన్లపై ప్రయాణికుల రద్దీని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది. రూ.434 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తేనున్నారు. అన్నీ సవ్యంగా జరిగితే సార్వత్రిక ఎన్నికలకు ముందే ప్రారంభించవలసింది. అయితే ఎన్నికల కోడ్ దృష్ట్యా చాలా మటుకు పెండింగ్ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇప్పటికే 98 శాతం పూర్తయినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు.ఈ స్టేషన్ అందుబాటులోకి వచ్చాక ప్రతినిత్యం 50 రైళు తిరిగేందుకు అవకాశం ఉంటుందంటున్నారు. అలాగే రోజుకు 25 వేల మంది ప్రయాణించేందుకు వీలుంటుంది. రానున్న రోజుల్లో రైళ్లు పెరిగే కొద్దీ ప్రయాణికుల సంఖ్య మరింత పెరగవచ్చని రైల్వే అధికారులు చెబుతున్నారు.ఇక్కడ కల్పించిన నదుపాయాలు చూస్తే షాకింగే..ప్రయాణికుల సౌలభ్యం కోసం 9 ఎస్కలేటర్లు, 5 లిఫ్టులు కల్పించారు. అలాగే రెండు సబ్ వే లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. చర్లపల్లి రైల్వే స్టేషన్ చుట్టుపక్కల రహదారులను విస్తరించారు. ఎంఎంటీఎస్ రైళ్లను అనుసంధానీకరించే ప్రక్రియను వేగవంతం చేశారు. చర్లపల్లి టెర్మినల్ భవనం మొదటి అంతస్థులో ఆడవారికి, మగవారికి వేర్వేరుగా విశ్రాంతి గదులు, క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇక గ్రౌండ్ ఫ్లోర్ లో టికెట్ బుకింగ్ కౌంటర్లు ఆరు ఉన్నాయి. ప్రయాణికుల కోసం వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కూడా ఉన్నాయి. 24 గంటలు సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.ప్రయాణికులు వాహనాలు నిలిపేందుకు అతి విశాలమైన పార్కింగ్ ప్లేస్ కూడా ఉంది. గోరఖ్ పూర్ టూ సికింద్రాబాద్, షాలిమార్ టూ సికింద్రాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్ ప్రెస్, చెన్నై టూ నాంపల్లి చార్మినార్ ఎక్స్ ప్రెస్ రైళ్లను యుద్ధప్రాతిపదికన ప్రారంభించనున్నారు. త్వరలోనే మరిన్ని రైళ్లు ఇక్కడ హాల్టింగ్ కోసం ఆగనున్నాయి. శాతవాహన ఎక్స్ ప్రెస్, సిర్పూర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్, గోల్కొండ ఎక్స్ ప్రెస్, తదితర రైళ్లు ఇప్పటికే హాల్డింగ్ పాయింట్ కింద నిలుపుతున్నారు రైల్వే అధికారులు. త్వరలోనే ప్రధాని మోదీ త్వరలో చర్లపల్లి టెర్మినల్ ను ప్రారంభించనున్నారు.

# సిగెరెట్ల కంటే క్యాండిల్స్ ఎంత ప్రమాదకరమైనవో మీకు తెలుసా ?



సహజం గా చాలామంది సువాసనలను వెదజల్లే క్యాండిల్స్ ని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. పుట్టినరోజు వేడుకకు గాని లేదా ఏదైనా కుటుంబ వేడుకలు జరిగేటప్పుడు గాని లేదా క్రిస్టమస్ వేడుక సమయంలో ఇలాంటి క్యాండిల్స్ ని ఎక్కువగా వెలిగిస్తుంటారు, వాడుతుంటారు. ఇవి ఇంటిని అందంగా అలంకరించడానికి మాత్రమే పనికివస్తాయి అనుకుంటే పొరపాటు. వీటి వల్ల హాయిగొలిపే సువాసనలు కూడా మన చుట్టూ వ్యాపిస్తాయి. కానీ, ఆ సువాసనలతోపాటు ఎన్నో ప్రమాదకరమైన, హానికర రసాయన వాయువులను విడుదల చేస్తాయని, అవి మన ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయి అని మీకు తెలుసా ? చాలా వరకు క్యాండిల్స్ సిగెరెట్ల కంటే కూడా చాలా ప్రమాదకరమైనవి. ఎందుకంటే అవి క్యాన్సర్ కారక రసాయనాలతో కూడిన పదార్థాలను గాలిలోకి విడుదల చేస్తాయి. అవి శరీరం పై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. క్యాండిల్స్ తయారీలో ఉపయోగించే పేరఫిన్ మైనంతో కనీసం అంటే, తక్కువలో తక్కువ 20 ప్రమాదకరమైన రసాయనాలు ఉంటాయి. వీటిల్లో ట్రై క్లోరో ఈథేన్, అసిటోన్, జైలీన్, ఫెనాల్, క్రెసోల్, క్లోరోబెంజెన్ మొదలగు అత్యంత ప్రమాదకర పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. ఇవి క్యాన్సర్



కారకాలు మాత్రమే కాదు, ఊపిరితిత్తుల్లో విపరీతమైన ఇబ్బందిని కలిగిస్తాయి మరియు శరీర అవయవాలకు నష్టాన్ని చేకూరుస్తాయి మరియు మెదడు పనితనం పై దుష్ప్రభావాన్ని చూపిస్తాయి. సువాసనలు వెదజల్లే క్యాండిల్స్ లో రసాయనాలు మరింత ఎక్కువగా ఉంటాయి. అవి మరిన్ని అనారోగ్య సమస్యలకు గురిచేస్తాయి. వీటి నుండి వెలువడే సువాసనలను ఎప్పుడైతే మనం పీలుస్తామో, అటువంటి సమయంలో రసాయనాలు కూడా మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇవి సిగెరెట్లకంటే కూడా చాలా హానికరం. కావున ఇటువంటి క్యాండిల్స్ కి దూరంగా ఉండటం ఉత్తమం. ఎప్పుడైతే ఒక క్యాండిల్ ని వెలిగిస్తారో అటువంటి సమయంలో అది మన చుట్టూ ప్రక్కల వాతావరణాన్ని విషతుల్యమైన వాయువులతో నింపేస్తుంది. అటువంటి సమయంలో ఎవరైతే ఇలాంటి హానికర రసాయనాలను పీలుస్తారో వారి పై అవి తీవ్రమైన దుష్ప్రభావాన్ని చూపుతాయి. క్యాండిల్స్ ఎలా వ్యక్తుల శరీరాలకు ప్రమాదకరమైన ఆరోగ్యసమస్యలు తెచ్చి పెడతాయో మనం ఇప్పుడు ఈ వ్యాసం లో తెలుసుకుందాం. ఊపిరితిత్తుల సమస్యలు మరియు ఆస్తమా : క్యాండిల్స్ తయారీలో ఉపయోగించే పేరఫిన్ మైనం వల్ల ఆస్తమా మరింతగా ఎక్కువైపోతోంది. దీని వల్ల ఉపిరి సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఎప్పుడైతే క్యాండిల్స్ ని వెలిగిస్తారో అప్పుడు మైనం కరుగుతుంది. ఆ సమయంలో ఒకరకమైన వాసన విడుదల అవుతుంది. ఈ వాసన ఊపిరి సంబంధిత సమస్యలను సృష్టిస్తాయి మరియు ఊపిరితిత్తులకు ఇబ్బంది కలిగిస్తాయి. తల నొప్పి : సువాసన వెదజల్లే క్యాండిల్స్ ని వాడటం వల్ల కలిగే మరొక ప్రమాదకరమైన అంశం ఏమిటంటే, ఇది విపరీతమైన తలనొప్పిని కలిగిస్తాయి. ఎప్పుడైతే ఈ క్యాండిల్స్ నుండి వెలువడే వాయువులను పీలుస్తారో చాలా మంది ప్రజలు తలనొప్పి వల్ల భాధపడుతారు. ఇలా జరగటానికి కారణం ఆయా క్యాండిల్స్ లో హానికరమైన బెంజిన్ మరియు టొలేనే వంటి హానికరమైన రసాయనాలు క్యాండిల్స్ లో ఉండటమే. మూత్రపిండాల్లో కణితులు : క్యాండిల్స్ వెలిగించినప్పుడు, పేరఫిన్ వల్ల విడుదలయ్యే వాయువుల వల్ల మూత్రపిండాల్లో కణితులు ఏర్పడే ప్రమాదం ఉంది. అందుచేతనే చాలామంది వైద్య నిపుణులు ఈ రకమైన వాయువులకు గాని లేదా ఇలాంటి క్యాండిల్స్ కు గాని సాధ్యమైనంత వరకు దూరంగా ఉ ంటే మంచిదని సూచిస్తున్నారు. క్యాండిల్ ఒత్తుల్లో ఉండే సీసం : సీసం ఆరోగ్యం పై విపరీతమైన దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. ఇది మెదడుకి, ఊపిరితిత్తులకు, కాలేయానికి నష్టం చేకూరుస్తుంది మరియు హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ప్రతి క్యాండిల్ కొట్టుకి సీసం ఉంటుంది. వీటి సహాయం వల్లనే క్యాండిల్ నిటారుగా నిలబడగలుగుతుంది. ఎప్పుడైతే ఈ ఒత్తుని వెలిగిస్తామో అటువంటి సమయంలో ఈ సీసం గాలిలోకి కలుస్తుంది. అప్పుడు



ఈ గాలిని చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలందరూ పీల్చడం ప్రారంభిస్తారు. వికటించే ప్రతిచర్యలు : క్యాండిల్స్ లో ఉపయోగించే కృత్రిమ సువాసనల రసాయనాల వల్ల ఊపిరి తీసుకొనే మార్గానికి విపరీతమైన ఇబ్బంది కలుగుతుంది. దీని వల్ల ఊపిరి సంబంధమైన సమస్యలు అధికం అవుతాయి. దీంతో చాలామంది ప్రజల్లో వికటించే ప్రతి చర్యలు ప్రారంభం అవుతాయి. క్యాండిల్స్ ఉ పయోగించడం వల్ల కలిగే అత్యంత ప్రమాదకరమైన అంశాల్లో ఇది కూడా ఒకటి. హానికరమైన క్యాండిల్స్ భారిన పడకుండా ఉండటానికి పాటించాల్సిన చిట్కాలు : కుత్రిమ సువాసనలను వెదజల్లే క్యాండిల్స్ మరియు రకరకాల సువాసనలను వెదజల్లే క్యాండిల్స్ కు దూరంగా ఉండండి. పేరాఫిన్ క్యాండిల్స్ కు బదులుగా బీస్ వాక్స్ మరియు సోయ్ క్యాండిల్స్ ను ప్రత్యామ్యాయంగా వాడండి. మీరు గనుక సువాసన వెదజల్లే క్యాడిల్స్ ను వాడాలనుకున్నట్లైతే , ఆ క్యాండిల్స్ పరిసరాల్లో ఎక్కువసేపు ఉండవలసి వస్తే అటువంటి సమయంలో ఇంటిలోని కిటికీలను తీసివేయండి. క్యాన్సర్ : ఎప్పుడైతే క్యాండిల్ ను వెలిగిస్తామో, అప్పుడు అందులోని పేరఫిన్ కరగటం మొదలవుతుంది. ఆ సమయంలో క్యాన్సర్ కారక వాయువులు విడుదల అవుతాయి. అవి గాలిలో కలుస్తాయి. వీటిల్లో బెంజిన్ మరియు టొలేనే రసాయనాలు ఉంటాయి. డీజిల్ ఇంజిన్ నుండి ఏ రకమైన వాసన వస్తుందో, వీటి నుండి కూడా అదే రకమైన వాసన వస్తుంది. క్యాండిల్స్ నుండి వెలువడే వాసనలను పీల్చడం వల్ల క్యాన్సర్ భారిన పడే అవకాశాలు ఎక్కువ. క్యాండిల్స్ వల్ల మన శరీరం పై పడే అత్యంత ప్రమాదకరమైన ప్రభావాల్లో ఇది చాలా హానికరమైనది



# మంచినీటికి గడువు తేదీ ఉంటుందా?

మీరెప్పుడైనా బయట వాటర్ బాటిల్ కొనప్పుడు దాని మీద ఎక్స్పైరీ( గడువు )తేదీని గమనించారా? కచ్చితంగా ఉంటుంది. ఈ సారి పరిశీలించండి. అనాదికాలంగా భారతీయులు బావినీటినో, లేదా భూగర్భ జలాన్నో తాగుతూ వస్తున్నారు. వాటికి లేని ఎక్స్పైరీ తేదీ మంచినీళ్ల బాటిల్‌కు ఎలా వస్తుందో అర్థం కావడం లేదా? ఈ మధ్య కాలంలో బయట దొరికే మంచి నీళ్ల బాటిళ్లు అస్సలు మంచివి కావని రకరకాల పుకార్లు పుట్టుకొస్తున్నాయి. దేన్ని నమ్మలేని పరిస్థితి. ఇలాంటి సందర్భంలో అసలు మంచినీళ్లకు ఎక్స్పైరీ తేదీని అంటూ ఒకటుంటుందా అన్న సందేహం ఉ త్పన్నమవుతుంది. నీటి ఎక్స్పైరీ తేదీ గురించిన కొన్ని వాస్తవాలను తెలుసుకుందాం.. వాస్తవం 1 నీళ్లు ఎప్పటికీ పాడవ్వవు. ఆహారపదార్థాలు పాడవుతాయి. ఇందులోనూ ఉప్పు, చక్కెరలు చెడిపోవు. వాస్తవం 2 మరి వాటర్ బాటిళ్లపైన ఎక్స్పైరీ తేదీలను ఎందుకు ముద్రిస్తారు? బాటిలింగ్ కంపెనీలు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కొన్న మంచినీళ్ల






సీసా ఎప్పటిలోగా ఉపయోగిస్తే మంచిదనే విషయాన్ని వినియోగదారులకు తెలియాలి. అందుకే ఆ తేదీని వేస్తారు. వాస్తవం 3 గడువు తేదీ రాయడానికి మరో కారణం రసాయనిక చర్యలు. అవును! ప్లాస్టిక్ సీసా రసాయనాలను ఉ త్పన్నం చేయగలవు. ఎక్కువ కాలంపాటు నీటిని ఉంచితే రసాయనిక చర్యల ఫలితంగా నీళ్లు కలుషితం అవ్వొచ్చు. వాస్తవం

4 రసాయనాలు నీటితో కలిశాక, దాని తాజాదనాన్ని కోల్పోతుంది. వాస్తవం 5 కూరగాయలు, మాంసం లాగా నీరు అనేది చెడిపోదు. నీళ్లు ఎప్పటికీ మంచివే. అయితే అది ఉన్న పాత్ర శుభ్రమైనదై ఉండాలి. సురక్షితమైన, అసురక్షితమైన నీటికి అక్కడే తేడా ఉంటుంది. వాస్తవం 6 ఇవి కాకుండా వేడికి, రసాయనాలకు, ఉంచే పాత్రలు తదితరాలన్నీ నీటి శుద్ధతను దెబ్బ తీసే ప్రమాదముంది. అందుకే ఈ సారి మంచి నీళ్ల సీసా కొనేప్పుడు దానిపైన ఎక్స్పైరీ తేదీని గమనించడం మర్చిపోకండి

# కాళ్లల్లో దురద ఫీలింగ్ దేనివలన వస్తుంది?




మీరు జాగింగ్ కి వెళ్ళినప్పుడు మీ కాళ్లలో ఏదో దురద ఫీలింగ్ కలగటం గమనించారా? ఇది మీరు జాగింగ్లో ఉన్న సమయంలోకానీ, తర్వాతకానీ వస్తుంది. దాని అర్థం ఏదో శరీరంలో సరిగా లేకపోవటం కూడా అయివుండవచ్చు. కానీ కొన్నిసార్లు, ఈ కారణాలు చాలా చిన్నవిగా ఉంటే, మరికొన్నిసార్లు తీవ్రంగా ఉండి వైద్య సాయం అవసరమవుతుంది. చిన్నకారణమైతే ఆ దురద రెండురోజుల్లో అదే పోతుంది. కానీ రక్తప్రసరణకి చెందిన లోపాల వంటి తీవ్ర విషయాలైతే, మీరు వైద్యున్ని సంప్రదించాల్సి ఉంటుంది. వ్యాయామం చేసేటప్పుడు సరిగ్గా వార్మింగ్ అప్ చేసుకోవటం వంటివి చేయటం వలన శరీరంలో వేడి నెమ్మదిగా పెరిగి, దీర్ఘశ్వాస తీసుకోవడం వలన రక్తప్రసరణ సరిగ్గా ఉంటుంది. గాలాడే బట్టలు ధరించండి, వైద్యున్ని కూడా తొందరగా కలవటం మర్చిపోవద్దు. కారణం చ1 మీరు వ్యాయామం చేయటానికి కొత్త అయితే, రక్తనాళాలు వెడల్పయి దురదగా అన్పించటం సహజం. ఇంకా, వ్యాయామం చేయటం వలన నరాలు ప్రేరేపితమై ఏదో గుచ్చుకుంటున్నట్లుగా అన్పిస్తుంది. మీ శరీరానికి కొత్త పనులు అలవాటయ్యాక ఈ దురద ఫీలింగ్ పోతుంది. కారణం చ2 మీకు సున్నిత చర్మం ఉన్నట్లయితే, మీరు వాడే సబ్బునుంచి, వేసుకున్న బట్టల




వరకు ఏమైనా రన్నింగ్ చేసేటప్పుడు దురద భావాన్ని కలిగించవచ్చు. కారణం చ3 ఇది చర్మ ఉపరితలానికి దగ్గరగా ఉన్న రక్తనాళాల వ్యాధి వలన కూడా కావచ్చు. డాక్టర్ ను సంప్రదించండి. రన్నింగ్ చేసేటప్పుడు కాళ్ళలో రక్తప్రసరణ సరిగా జరగకపోతే, కితకితలు వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది. కారణంచ4 సరైన తేమలేకపోవటం వలన కూడా దురద ఫీలింగ్ కలగవచ్చు. పొడి వాతావరణం కూడా కారణం కావచ్చు. మీ చర్మాన్ని తేమగా ఉంచుకోవటానికి మాయిశ్చరైజర్ ను ఉపయోగించండి. మా ఫస్ట్ నైట్ అయిపోయాక మా ఆయన మరో అమ్మాయితో రొమాన్స్ మొదలుపెట్టాడు - ఓఎ ాబినీతీఎ చ72 బ్లాక్ గ్రేప్స్ ద్వారా కలిగే 10 ఆరోగ్య ప్రయోజనాలు మొహంపై బుగ్గలు అమర్చుకుంది. ఎందుకో తెలిస్తే ...! ఈవజీబిబీతీవట ఖనీబబిబ కారణంచ5 మీరు పరుగుకి వెళ్ళినప్పుడు, బయట చల్లని వాతావరణం మీకు దురద ఫీలింగ్ ను కలిగించవచ్చు ఎందుకంటే రక్తం



సడెన్ గా మీ చర్మంలోకి ప్రవహిస త్తుంది. కారణంచ6 మీ చర్మం మరియు వేసుకున్న బట్టలకి మధ్య ఘర్షణ వలన కూడా దురద ఫీలింగ్ కలగవచ్చు. దాని వల్ల రాష్ కూడా వస్తుంది. కారణంచ7 మీకు ఇతర లక్షణాలు అనగా ఛాతీలో పట్టేయ డం, శ్వాస అందకపోవడం, వికారం మరియు కాళ్ళలో దురదలాంటి ఫీలింగ్ ఇవన్నీ కన్పిస్తే, వెంటనే డాక్టర్ దగ్గరకి వెళ్ళండి, అది సీరియస్ విషయం కావచ్చు కూడా





## ప్రొస్టేట్ క్యాన్సర్ : ఈ 9 అసాధారాణ లక్షణాలను విస్మరించొద్దు

ఈ రోజుకు మనం ఎలా ఉన్నామో అన్నదానికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. జీవితం ఏ క్షణంలోనైనా ఎదురు తిరగొచ్చు. నిజమే! మనుషుల జీవితం మారేందుకు క్షణాలు చాలు. ప్రాణాలు అంతే! క్యాన్సర్ లాంటి తీవ్రమైన రుగ్మతలు ఉన్నాయని తెలిసిన క్షణం నుంచి జీవితంపైన భారమైన ప్రభావం చూపిస్తుంది.క్యాన్సర్ ఒక్కో కణతిని, అవయవాన్ని దహించి వేస్తుంది. ఒక్కో క్యాన్సర్ కణతి శరీరంలో విజృంభించి ప్రమాదకరంగా మారవచ్చు. క్యాన్సర్ సంకేతాలు రోగులకే కాదు వారి సన్నిహితులకు తీవ్రమైన బాధ కలిగించగలదు. క్యాన్సర్ శరీరంలో ఏ అవయవానికైనా సోకవచ్చు. తల నుంచి కాలి వేలి దాకా కాదేదీ క్యాన్సర్‌కు అనర్హం. కొన్ని ముఖ్యమైన క్యాన్సర్లలో మలద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, మెదడు వాపు, ప్రొస్టేట్ క్యాన్సర్‌లు ఉన్నాయి. ఇప్పుడు మనం ప్రొస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలను తెలుసుకొని తగిన జాగ్రత్త పడదాం. ప్రొస్టేట్ క్యాన్సర్ అంటే...? ప్రొస్టట్ క్యాన్సర్ ముఖ్యంగా ప్రొస్టేట్ గ్రంథిని ప్రభావం చేస్తుంది. ఇది మగవారి మూత్రనాళం కింద ఉంటుంది. ప్రొస్టేట్ గ్రంథి వీర్యం ఉత్పత్తికి, లైంగిక సంపర్కానికి సహకరిస్తుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ లక్షణాలు అస్సలు విస్మరించవద్దు. 1. తరచూ మూత్రం ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోకపోయినా



సాధారణం కంటే ఎక్కువ సార్లు మూత్రం వస్తుంటే అనుమానించాల్సిందే. ఇది డయాబెటిస్, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్, ప్రొస్టేట్ క్యాన్సర్ లాంటి రుగ్మతలకు దారితీయవచ్చు. 2. మూత్రం పోసేటప్పుడు ఇబ్బంది ప్రొస్టేట్ క్యాన్సర్ సోకినవారు మూత్రం పోసేటప్పుడు కొన్ని ఇబ్బందులు పడతారు. మూత్రం మొదలయ్యేందుకు, పోసేందుకు తీవ్రమైన నొప్పి కలిగించొచ్చు. కొన్నిసార్లు మూత్రనాళం కంట్రోల్ తప్పవచ్చు. కాళ్లపై ముడతలని తగ్గించుకోవడమెలా? బ్లాక్ గ్రేప్స్ ద్వారా కలిగే 10 ఆరోగ్య ప్రయోజనాలు మొహంపై బుగ్గలు అమర్చుకుంది. ఎందుకో తెలిస్తే ...! ఈవజీబిబీతీవట ఖనీబబిబ 3. బ్లాడర్ లీక్ అవ్వొచ్చు మూత్రం పోసిన కొన్ని నిమిషాల తర్వాత కూడా అండర్‌వేర్‌లో మూత్రపు ఛాయలు కనిపిస్తే అది బ్లాడర్ లీక్ అయి ఉండొచ్చని చెప్పొచ్చు. ఇది ప్రొస్టేట్ క్యాన్సర్‌కు లక్షణంగా చెప్పొచ్చు. ఈ లక్షణాన్ని సులువుగా తీసుకోకూడదు. క్యాన్సర్ అడ్వాన్స్ దశకు చేరుకుందని సంకేతం. 4. వీర్యం తగ్గిపోవడం ఇప్పుడప్పుడే పిల్లలు వద్దనుకునే చాలా మంది మగవాళ్లు తమ వీర్యం పరిమాణం గురించి అంతగా పట్టించుకోరు. అయితే వీర్యం తగ్గిపోతుంటే అది ప్రొస్టేట్ క్యాన్సర్‌కు దారితీసే అవకాశం ఉంది. 5. మూత్రంలో రక్తం మూత్రంలో రక్తం గమనించినా, ఉన్నదాని కంటే గాఢంగా కనిపించినా ఎన్నో రకాల వ్యాధులకు లక్షణంగా చెప్పవచ్చు. దీంట్లో భాగంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, డయాబెటిస్, కిడ్నీలో రాళ్లు. మూత్రంలో రక్తం ప్రొస్టేట్ క్యాన్సర్‌కు సంకేతంగాను చెప్పొచ్చు. అందుకే హెల్త్ చెకప్ చేయించుకోవడం మంచిది. 6. నొప్పితో రతి సాధారణంగా సంభోగంలో పాల్గొనేప్పుడు లేదా హస్తప్రయోగం చేసుకునేటప్పుడు ఉచ్ఛ దశలో ఎలాంటి నొప్పి అనుభవం కాదు. అలా కాకుండా రతి లేదా హస్తప్రయోగం నొప్పి అనుభవాన్ని కలిగిస్తే అది బ్లాడర్ క్యాన్సర్ లక్షణం అయి ఉండొచ్చు. 7. పెద్ద పేగు నాళంలో నొప్పి పెద్ద పేగు నాళంలో తీక్షణమైన నొప్పి లేదా ఒత్తిడి అనిపిస్తే అది ప్రొస్టేట్ క్యాన్సర్ లక్షణంగా చెప్పవచ్చు. ప్రొస్టేట్ గ్రంథిలో కణాల వృద్ధి వల్ల ఆ భాగం ఇన్ఫెక్షన్‌కు గురి కావచ్చు. ఈ రెండు భాగాలు ఒకదానితో ఒకటి దగ్గరగా ఉండటమే కారణం. 8. పొత్తి కడుపులో నొప్పి ప్రొస్టేట్ క్యాన్సర్ ఉంటే పొత్తి కడుపులో నొప్పిని మగవారు అనుభవిస్తారు.




# ఆర్థిక శాఖలో హల్వా వేడుక



న్యూఢిల్లీ, జూలై 17 : కేంద్ర బడ్జెట్ తయారీ తుది దశకు చేరిందనడానికి సంకేతంగా నిలిచే హల్వా వేడుకను మంగళవారం ఇక్కడి నార్త్ బ్లాక్ బేస్‌మెంట్‌లో ఆర్థిక శాఖ నిర్వహించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులు, బడ్జెట్ కూర్పులో పాలుపంచుకున్న సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మలా సీతారామన్ స్వయంగా అందరికీ వడ్డించారు. ఏటా పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు ఈ హల్వా వేడుకను జరుపడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈసారీ చేపట్టారు. ఈ నెల 23న ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కుగాను పూర్తిస్థాయి బడ్జెట్‌ను లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోతున్నారు. నిజానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రకటిస్తారు. అయితే ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల కారణంగా నాడు తాత్కాలిక బడ్జెట్‌నే తెచ్చారు. దీంతో అసలు బడ్జెట్ వచ్చేవారం రాబోతున్నది. గత మూడు బడ్జెట్‌లు, ఒక మధ్యంతర బడ్జెట్ తరహాలోనే ఈసారీ పేపర్‌లెస్ (డిజిటల్) బడ్జెట్‌నే తేనున్నారు. కేంద్ర బడ్జెట్‌కు చెందిన అన్ని డాక్యుమెంట్లు, వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ ఫర్ గ్రాంట్లు, ఆర్థిక బిల్లు మొదలైనవన్నీ 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్'లో అందుబాటులో ఉంటాయి. కాగా, హల్వా వేడుకకు ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్, ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి హాజరయ్యారు.

# ఎస్బీఐ, బీవోబీల నుంచి స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్..





కేంద్ర ప్రభుత్వ రంగ బ్యాంకులు భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) తమ ఖాతాదారుల కోసం ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు తెచ్చాయి. ఎస్బీఐ 444 రోజుల గడువుతో కూడిన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం తీసుకొస్తే, బ్యాంక్ ఆఫ్ బరోడా.. మాన్‌సూన్ ధమాకా పేరిట రెండు వేర్వేరు గడువులతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు తెచ్చింది. ఎస్బీఐ కొత్తగా తీసుకొచ్చిన 444 రోజుల గడువు ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ కింద చేసే డిపాజిట్లపై 7.25 శాతం అందజేస్తుంది. ఇతర ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలతో పోలిస్తే గరిష్ట వడ్డీ అందిస్తున్న స్కీం ఇదే. ప్రస్తుతం 'అమృత్ కలశ్' పేరిట అమల్లో ఉన్న 400 రోజుల స్పెషల్ డిపాజిట్ పథకంపై 7.10 శాతం వడ్డీ అందుతుంది. ఇక సీనియర్ సిటిజన్లకు 50 బేసిక్ పాయింట్లు ఎక్కువ వడ్డీ లభిస్తుంది. ఏడు రోజుల నుంచి 45 రోజుల్లోపు గడువు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంపై సాధారణ పౌరులకు 3.5 శాతం, సీనియర్ సిటిజన్లకు నాలుగు శాతం, 46-179 రోజుల్లోపు గడువు పై సాధారణ పౌరులకు 5.5, సీనియర్ సిటిజన్లకు ఆరు శాతం, 180-210 రోజుల గడువు పథకంపై సాధారణ పౌరులకు 6.25, సీనియర్ సిటిజన్లకు 6.75, 211 రోజుల నుంచి ఏడాది లోపు గడువు పథకంపై సాధారణ పౌరులకు 6.5, సీనియర్ సిటిజన్లకు ఏడు శాతం వడ్డీ లభిస్తుంది. ఏడాది నుంచి రెండేండ్ల లోపు గడువుపై సాధారణ పౌరులకు 6.8 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.3, రెండేండ్ల నుంచి మూడేండ్ల లోపు గడువు గల పథకంపై సాధారణ పౌరులకు ఏడు శాతం, సీనియర్ సిటిజన్లకు 7.5, ఐదేండ్ల లోపు గడువు గల పథకంపై సాధారణ పౌరులకు 6.75, సీనియర్ సిటిజన్లకు 7.25, పదేండ్ల లోపు గడువు గల పథకంపై సాధారణ పౌరులకు 6.5, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేట్ ఆఫర్ చేస్తున్నది.

రెండు గడువులతో బీవోబీ వేర్వేరు ఎఫ్‌డీలు

బ్యాంక్ ఆఫ్ బరోడా 333 రోజులు, 399 రోజుల గడువు పేరుతో రెండు వేర్వేరు ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలు తెచ్చింది. 333 రోజుల గడువు పథకంపై 7.15 శాతం, 399 రోజుల గడువు పథకంపై 7.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తున్నది. రెండింటిలోనూ సీనియర్ సిటిజన్లకు 50 బేసిక్ పాయింట్ల వడ్డీ అధికంగా అందజేస్తుంది. 14 రోజుల్లోపు గడువు గల ఫిక్స్ డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు 4.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 4.75 శాతం వడ్డీ అందిస్తోంది. 45 రోజుల్లోపు గడువు పథకంపై సాధారణ పౌరులకు 6 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.50 శాతం, 90 రోజుల్లోపు పథకంపై సాధారణ పౌరులకు 5.6 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.10 శాతం, 210 రోజుల్లోపు గడువుపై సాధారణ పౌరులకు 5.75, సీనియర్ సిటిజన్లకు 6.25, 270 రోజుల్లోపు గడువు పథకానికి సాధారణ పౌరులకు 6.15 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.65 శాతం వడ్డీ అందిస్తుంది. ఏడాది లోపు (333 రోజులు, 360రోజులు మినహా) పథకంపై సాధారణ పౌరులకు 6.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.75 శాతం, మాన్ సూన్ ధమాకా పథకం కింద సాధారణ పౌరులకు 7.15, సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ అందుతుంది. 360 రోజుల పథకం (బీవోబీ 360) పథకంపై సాధారణ పౌరులకు 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.60 శాతం, ఏడాది గడువు పథకంపై సాధారణ పౌరులకు 6.85 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.35 శాతం, 399 రోజుల బీవోబీ మాన్ సూన్ ధమాకా పథకంపై సాధారణ పౌరులకు 7.25, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ అందుతుంది. ఏడాది నుంచి 400 రోజుల్లోపు, 400 రోజుల నుంచి రెండేండ్ల వరకూ గడువు గల పథకంపై సాధారణ పౌరులకు 6.85, సీనియర్ సిటిజన్లకు 7.35 శాతం మూడేండ్ల లోపు సాధారణ పౌరులకు 7.15, సీనియర్ సిటిజన్లకు 7.65, ఐదేండ్ల లోపు గడువు పథకంపై సాధారణ పౌరులకు 6.5, సీనియర్ సిటిజన్లకు 7.15, పదేండ్ల లోపు పథకంపై సాధారణ పౌరులకు 6.5, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తున్నది.

# జామెట్రీ బాక్స్ 'క్యామ్లిన్'.. సుభాష్ దండేకర్ ఇక లేరు..!




జామెట్రీ క్యామ్లిన్ బాక్స్‌ను కనుగొన్న సుభాష్ దండేకర్ (86) ఇక లేరు. ముంబయిలో సోమవారం తుదిశ్వాస విడువగా.. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. నాణ్యమైన స్టేషనరీ, ఎడ్యుకేషన్ ప్రొడక్స్ ఉత్పత్తులకు నిలిచిన క్యామ్లిన్‌ను 1931లో దిగంబర్ పరశురామ్ దండేకర్ క్యామ్లిన్‌ను స్థాపించారు. సుభాష్ దండేకర్ కంపెనీని మరింత విస్తరించారు. 'హార్స్ బ్రాండ్' ఇంక్ పౌడర్, టాబ్లెట్‌తో ప్రారంభించిన సంస్థ 1946లో ప్రవేటు సంస్థగా మారింది. ఇక 1998లో పబ్లిక్ సంస్థగా మారింది. 1960ల్లో కంపెనీ ఆఫీస్ స్టేషనరీ, ప్రొఫెషనల్ ఆర్టిస్టులకు సంబంధించిన టూల్స్‌ను సైతం ఉత్పత్తి చేసింది. ఆయన తీసుకున్న చొరవ కారణంగా కంపెనీ పేరే ఆయన ఇంటిపేరుగా మారింది. 2011లో జపనీస్ కొకుయో మెజారిటీ వాటాను కొనుగోలు చేయడం సహా క్యామ్లిన్ ఆయన పదవీకాలంలో ఎన్నో మైలురాళ్లను చూసింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కుకుయో ఉత్పత్తులను భారత మార్కెట్‌కు పరిచయం చేయడమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో క్యామ్లిన్ విస్తరణకు మార్గం సుగమం చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎలా ఉన్నా క్యామ్లిన్ భారతీయులకు ప్రియమైన బ్రాండ్‌గా మిగిలింది. దేశవ్యాప్తంగా పాఠశాలల్లోని విద్యార్థుల చేతుల్లో క్యామ్లిన్ బ్రాండ్ జామెట్రి బాక్స్ కనిపించింది. ఇంటర్నెట్ గురించి పిల్లలకు అంతగా తెలియని రోజుల్లో జామెట్రి బాక్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడింది. ఇక సుభాష్ దండేకర్ సామాజిక సేవలోనూ పాల్గొన్నారు. 1992 నుంచి 1997 వరకు మహారాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ చీఫ్‌గా పని చేశారు. కార్మికులకు గౌరవం, వ్యాపారంలో విలువ పరిరక్షణ కోసం కృషి చేశారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మరాఠీ పరిశ్రమకు ఖ్యాతిని తీసుకువచ్చిన వ్యక్తి అని కొనియాడారు. సుభాష్ దండేకర్ క్యామ్లిన్‌తో ఉపాధి కల్పించడంతో పాటు వేలాది మంది యువత జీవితాల్లో వెలుగులు ప్రసరింపజేశారని.. విలువల పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

# నకిలీ వెబ్ సైట్లతో నేరగాళ్ల వల.. పెట్టుబడిదారులూ బీ అలర్ట్..



మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్ పై దేశంలోని ప్రజలకు ఆసక్తి పెరిగింది. వాటిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. రాబడిని పెంచుకునే మార్గాలలో వీటికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది మంచి విషయమే అయినప్పటికీ షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ పేరుతో మోసాలు కూడా పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన తక్కువగా ఉండడంతో చాలామంది మోసపోతున్నారు. ప్రస్తుతం అప్ స్టాక్స్ పేరుతో మోసాలు జరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్ల దీని పేరుతో అనేక ఆఫర్లు ప్రకటించి పెట్టుబడిదారులకు మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని అప్ స్టాక్స్ సంస్థ గుర్తించింది. పెట్టుబడిదారులు మోసాలకు గురికాకుండా మార్గదర్శకాలను జారీ చేసింది. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని, పెట్టుబడి పెట్టేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీలు, కమోడీలు, ఫ్యూచర్లు తదితర అనేక విభాగాలలో అప్ స్టాక్స్ వ్యాపార సేవలను అందజేస్తున్న విషయం తెలిసిందే.

సూచనల జారీ..

ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్లాట్‌ఫారమ్ అయిన అప్‌స్టాక్స్ తన పెట్టుబడిదారులకు పలు సూచనలు జారీ చేసింది. పెరుగుతున్న ఏఐ టెక్నాలజీతో కొందరు నేరగాళు ప్రముఖ కంపెనీల బ్రాండ్‌ల మాదిరిగా వ్యవహరిస్తూ సాధారణ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపింది. అప్‌స్టాక్స్ సైబర్ సెక్యూరిటీ బృందం ఈ స్కామ్ లను గుర్తించింది. నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్‌ల సృష్టించి, విద్యా కోర్సులు, స్టాక్ చిట్కాలు, హామీనిచ్చే రాబడిని అందిస్తామని చెబుతున్నారని పేర్కొంది. ముఖ్యంగా అప్ స్టాక్స్ పేరుతోనూ ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని చెప్పింది.

నకిలీ సోషల్ మీడియా ఛానెళ్లు..

కొందరు అప్‌స్టాక్స్ ఉద్యోగులుగా నటిస్తూ అప్‌స్టాక్స్ ఫెసిలిటీస్ గ్రూప్, అప్‌స్టాక్స్ ఇన్వెస్ట్‌మెంట్ అకాడమీ వంటి నకిలీ చానెళ్లను నిర్వహిస్తున్నారు. వీటిలో అప్‌స్టాక్స్ పేరుతో స్టాక్ మార్కెట్‌లో విద్యా కోర్సులు, సెషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. ప్రధానంగా టైర్ 2, టైర్ 3కి చెందిన ఖాతాదారులు సరైన అవగాహన లేకపోవడంతో ఈ మోసాలకు గురవుతున్నారు.

పెట్టుబడిదారుల రక్షణకు చర్యలు..

అప్‌స్టాక్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో రవి కుమార్ ఈ విషయంపై స్పందించారు. తమ పెట్టుబడిదారుల భద్రతకు ప్రాధాన్యమిస్తామన్నారు. సురక్షితమైన పెట్టుబడి వాతావరణాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. తమ అధికారిక ఛానెల్ ద్వారా మాత్రమే లావాదేవీలను నిర్వహించాలని పెట్టుబడిదారులకు సూచించారు. ముఖ్యంగా వెల్త్ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ దాని ప్రతినిధులు వినియోగదారులను ఏదైనా లింక్ ద్వారా డబ్బును బదిలీ చేయాలని కోరారన్నారు.

# టెక్ కంపెనీలకు షాక్.. బడ్జెట్లో రోబో ట్యాక్స్! ఉద్యోగులకు భరోసా ఇచ్చేలా..



ఈ బడ్జెట్ లో రోబో ట్యాక్స్ విధించే అవకాశం ఉందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు దీనిపై కాస్త స్పష్టత వచ్చింది. ఈ బడ్జెట్లో రోబో ట్యాక్స్ విధించే అవకాశం లేదని తెలుస్తోంది. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగులు తగ్గిపోతున్నారు అనే అంశంపై మాత్రం కీలక నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. ఏఐ, డీప్ టెక్, మెషిన్ లెర్నింగ్ అనే మూడు అంశాలపై చర్యలు ఉంటాయని నిపుణులు వివరిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ ఈనెల 23వ తేదీన పార్లమెంట్ ముందుకు రానుంది. ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ పై అనేక అంచనాలు ఉన్నాయి. వివిధ రాయితీలు, పన్ను తగ్గింపులు, సబ్సిడీల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. వివిధ వర్గాల వారు తమకొచ్చే రాయితీల కోసం ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో అంశం తెరపైకి వచ్చింది. అది రోబో ట్యాక్స్ గురించి. ఈ బడ్జెట్ లో రోబో ట్యాక్స్ విధించే అవకాశం ఉందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు దీనిపై కాస్త స్పష్టత వచ్చింది. ఈ బడ్జెట్లో రోబో ట్యాక్స్ విధించే అవకాశం లేదని తెలుస్తోంది. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగులు తగ్గిపోతున్నారు అనే అంశంపై మాత్రం కీలక నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. ఏఐ, డీప్ టెక్, మెషిన్ లెర్నింగ్ అనే మూడు అంశాలపై చర్యలు ఉంటాయని నిపుణులు వివరిస్తున్నారు. ఆ అంశాల గురించి తెలుసుకుందాం. స్వదేశీ జాగరణ్ మంచ్ అధిపతి అశ్వనీ మహాజన్ ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి రోబో పన్ను ను సూచించారు. ఆయన మాట్లాడుతూ కొత్త సాంకేతికతలు చాలా అవసరం. అయితే ఏఐ కారణంగా దేశంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు పోయే అవకాశం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మార్గం కనుగొనాలన్నారు. దీనికి ప్రతిగా ఆర్థిక మంత్రిత్వ శాఖ కీలక అప్ డేట్ ఇచ్చినట్లు సమాచారం. ఈ బడ్జెట్ లో రోబో ట్యాక్స్ ఉండబోదని చెబుతూనే.. ఏఐ సాంకేతికతను వినియోగించుకునే కంపెనీలు, కార్పొరేట్లపై పన్ను విధించినట్లు తెలుస్తోంది. అయితే ఉద్యోగాల తగ్గింపు, తక్కువ నియామకాలకు పరిహారం చెల్లించాలని సూచించేలా మాత్రం ఉండకపోవచ్చు. అలాగే రోబో ట్యాక్స్ వల్ల అనవసరంగా భయాందోళనలు కలిగే అవకాశం ఉందని కూడా ప్రభుత్వం భావిస్తోంది.ఏఐ, డీప్ టెక్, మెషిన్ లెర్నింగ్ అనే మూడు సమస్యలకు బడ్జెట్లో పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు. మెషిన్ లెర్నింగ్ అంటే ఏఐకి సంబంధించి ఒక శాఖ. మానవుల ఆలోచన, పని విధానాన్ని అనుకరించడానికి ఏఐకి సహాయ పడుతుంది. డీప్‌టెక్ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, బ్లాక్ చెయిన్, బయోటెక్ వంటి సాంకేతికతలకు సాధారణ పదం. బడ్జెట్ లో ఈ మూడు విషయాలపై స్పష్టత లభిస్తుంది. వాటి కారణంగా ప్రజలు ఉద్యోగాలు కోల్పోకుండా, ప్రత్యామ్నాయాలను కనుగొనే మార్గాలను పరిశీలిస్తుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ కారణంగా ఇటీవల పెద్ద ఎత్తున ఉద్యోగాలు పోతున్నాయి. పెద్ద కార్పొరేట్ సంస్థలన్నీ ఏఐపై దృష్టి సారిస్తున్నాయి. మానవ శక్తికి బదులుగా దీని వినియోగం పెరుగుతోంది. ఈ కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారిలో నైపుణ్యాలు పెంచేందుకు, దాని ఖర్చుల కోసం రోబో ట్యాక్స్ విధించాలనే ప్రతిపాదన వచ్చింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) పేపర్ కు అనుగుణంగానే ఈ సూచనలు వస్తున్నాయి.

# యెమెన్‌లో నిరుపేద ఇంట్లో జననం.. నేడు ఆసియా సంపన్నుల్లో అగ్రస్థానం.. ఇదీ ముకేశ్ అంబానీ ప్రస్థానం..!



ఆసియా ఖండంలోనే అపర కుబేరుడు అయిన ముకేశ్ అంబానీ ఇటీవల తన చిన్న కుమారుడు అనంత్ అంబానీ వివాహాన్ని ఘనంగా జరిపించారు. ఈ పెళ్లి కోసం ఏకంగా రూ.5 వేల కోట్లు ఖర్చు చేశారు. దాదాపుగా దేశంలోని ప్రముఖులందరూ ఈ పెళ్లికి హాజరయ్యారు. అయితే కోట్ల రూపాయలను మంచినీళ్లలా ఖర్చు చేసిన ముకేశ్ అంబానీ పుట్టుకతోనే సంపన్నుడు కాదు. ఓ నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. మరి నిరుపేద కుటుంబంలో పుట్టిన అంబానీ ఆసియా ఖండంలోనే అత్యంత సంపన్నుడిగా ఎలా ఎదిగారో ఇప్పుడు తెలుసుకుందాం. ముకేశ్ అంబానీ పుట్టుకతోనే ధనవంతుడు కాదు. ఆయన తండ్రి ధీరూభాయ్ అంబానీ బతుకుదెరువు కోసం యెమన్‌కు వెళ్లినప్పుడు అక్కడే జన్మించాడు. ముకేశ్ అంబానీ జన్మించినప్పుడు ధీరూభాయ్ అంబానీ యెమెన్‌లోని ఓ గ్యాస్ స్టేషన్‌లో పని చేసేవారు. ముకేశ్ అంబానీ పుట్టిన తర్వాత ఏడాదికి ధీరూభాయ్ అంబానీ తన కుటుంబంతో సహా భారతదేశానికి తిరిగి వచ్చారు. ముంబైలోని ఒక చిన్న అపార్ట్‌మెంటులో కాపురం పెట్టాడు. అప్పుడు ఆయన చేతిలో కేవలం రూ.500 మాత్రమే ఉన్నాయి. ధీరూభాయ్ అంబానీ ఎప్పుడూ పెద్దపెద్ద కలలు కంటూ ఆ కలల సాకారం కోసం కృషి చేసేవారు. అందరికంటే భిన్నంగా ఆలోచించేవారు. ఈ క్రమంలోనే 'రిలయన్స్ ఇండస్ట్రీస్' పేరుతో వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పుడు ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీగా ఎదిగింది. ముకేశ్ అంబానీ 1980 లలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో ఎంబీఏలో చేరారు. కానీ నిజ జీవితం క్లాస్‌రూమ్‌ల కంటే ఎక్కువ నేర్పుతుందని నమ్మి మధ్యలోనే చదువు మానేశారు. ఆ తర్వాత తండ్రి ధీరూ భాయ్ అంబానీకి సాయంగా సొంత కంపెనీలో ఉద్యోగంలో చేరారు. అప్పటి నుంచి ఆయన తీసుకున్న నిర్ణయాలు కంపెనీని మరింత ఉన్నత స్థానంలో నిలబెట్టాయి. ముకేశ్ అంబానీ రాబోయే 10 ఏళ్లకు సమాజంలో ఎలాంటి మార్పులు వస్తాయో అంచనా వేసి అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆ క్రమంలో ఆయన ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. అందుకే ఆయన కంపెనీలు నేడు కోట్లకు పడగలెత్తాయి. పెట్రోలియం రంగంలో, టెలికామ్ రంగంలో ముకేశ్ అంబానీ భారీ విప్లవం సృష్టించారు. 2016లో రిలయన్స్ సంస్థ జియో టెలికమ్యూనికేషన్ సర్వీస్‌ను ప్రారంభించింది. ఇది భారతదేశంలోని టెలికామ్ పరిశ్రమను పూర్తిగా మార్చివేసింది. ఇది టెలికామ్ ఇండస్ట్రీలో పెను విప్లవానికి కారణమైంది. ముకేశ్ అంబానీ ఫోన్‌లో మాట్లడటం, ఇంటర్నెట్‌ను వినియోగించడాన్ని చాలా చవకగా మార్చేశారు. అపరిమిత వాయిస్ కాల్‌లు, అపరిమిత డేటా ప్లాన్‌లను అందుబాటులోకి తెచ్చారు.

ముకేశ్ అంబానీ నివాసం ఇంద్ర భవనం


ముకేశ్ అంబానీ ప్రస్తుతం ముంబైలో విలాసవంతమైన భవనం అంటీలియాలో నివసిస్తున్నారు. ఈ విలాసవంతమైన భవనం విలువ ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. భారత కరెన్సీ ప్రకారం ఆయన ఇంటి విలువ రూ.8,350 కోట్లు. ఆ భవనంలో మొత్తం 27 అంతస్తులు ఉన్నాయి. భవనం విస్తీర్ణం 4,00,000 చదరపు అడుగులు. ఆ భవనంలో ఉన్నన్ని సౌకర్యాలు ఏ స్టార్ హోటల్‌లోనూ ఉండవు. ముకేశ్ అంబానీ మాన్షన్‌లో 3 హెలిప్యాడ్‌లు, 168 కార్ పార్కింగ్ గ్యారేజీలు, స్పాలు, స్విమ్మింగ్ పూల్స్, ప్రైవేట్ థియేటర్, స్నో ఛాంబర్‌లతో సహా అనేక సౌకర్యాలు ఉన్నాయి. ఒకవేళ నివాస ప్రాంతాల్లో భూకంపం సంభవించి దాని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6 గా నమోదైతే ఈ ప్రపంచంలోని అనేక ఇళ్లు నేలమట్టమవుతాయి. కానీ భూకంప తీవ్రత 8 నమోదైనా కూడా చెక్కు చెదరకుండా ముకేశ్ అంబానీ ఇంటిని నిర్మించారు. ఈ విలాసవంతమైన భవన నిర్వహణ బాధ్యతలను చూసుకోవడానికి అంబానీ 600 మంది ఉద్యోగులను నియమించుకున్నారు.

ఆటలంటే ముకేశ్ అంబానీకి మక్కువ

ముకేశ్ అంబానీకి ఆటలంటే మక్కువ. చదువుకునే రోజుల్లో హాకీ ఆడేవాడు. హాకీ, ఫుట్‌బాల్, అనేక ఇతర క్రీడలు ఆడే ముకేశ్ అంబానీ నెలలో 10 నుంచి 15 రోజులు గ్రామాల్లో ఉంటారు. ఆటపై ఉన్న అభిరుచి కారణంగానే ఆయన ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీకి యజమానిగా ఉన్నారు. అంతే కాకుండా ఇండియన్ సూపర్ లీగ్ ద్వారా భారతదేశంలో ఫుట్‌బాల్‌ను ప్రోత్సహించడానికి ముకేశ్ అంబానీ కృషి చేస్తున్నారు. అందుకోసం పెట్టుబడి కూడా పెట్టారు.

సాదాసీదాగా ముకేశ్ అంబానీ వ్యక్తిగత జీవితం

ఇక ముకేశ్ అంబానీ వ్యక్తిగత జీవితం విషయానికొస్తే ఆయన చాలా సాదాసీదాగా జీవించడానికి ఇష్టపడతారు. అతను తరచుగా తెలుపు, ముదురు రంగు షర్టులను ధరిస్తారు. ముకేశ్ అంబానీ డైట్ కూడా చాలా మామూలుగా ఉంటుంది. ఆయన సాంప్రదాయ గుజరాతీ ఆహారాన్ని ఇష్టపడతారు. శాఖాహార జీవన శైలిని అనుసరిస్తారు. ముకేశ్ అంబానీ మద్యం సేవించరు. రోజూ ఉదయం 5 గంటలకే నిద్ర లేస్తారు. రోజువారి కార్యక్రమాల కోసం కచ్చితమైన క్రమశిక్షణను పాటిస్తారు. ముకేశ్ అంబానీకి వ్యక్తిగతంగా క్రెడిట్ కార్డులు లేవు. దేనికైనా క్రెడిట్ కార్డులకు బదులుగా ఆయన నేరుగా చెల్లింపులు చేస్తారు.




# ఒకటి కాదు.. రెండు ఓటీటీలలో.. అవేంటంటే?




అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందననే రాబట్టుకుంది. థియేటర్లో సినిమాను చూసిన ప్రతీ ఒక్కరూ ఎమోషనల్‌గా కనెక్ట్ అవడమే కాక, బరువెక్కిన గుండెతో థియేటర్ నుంచి బయటకు వచ్చినట్లుగా ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. తాజాగా ఈ సినిమా రెండు ఓటీటీలలో విడుదలైన మంచి స్పందనను రాబట్టుకుంటోంది. అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందననే రాబట్టుకుంది. థియేటర్లో సినిమాను చూసిన ప్రతీ ఒక్కరూ ఎమోషనల్‌గా కనెక్ట్ అవడమే కాక, బరువెక్కిన గుండెతో థియేటర్ నుంచి బయటకు వచ్చినట్లుగా ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. థియేటర్లలో అలరించిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి వచ్చింది. అదీ కూడా ఒక్కటి కాదు.. రెండు ప్రముఖ ఓటీటీ సంస్థలలో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు వచ్చింది. అవేంటంటే.. అమెజాన్ ప్రైమ్ వీడియో, ఈటీవీ విన్‌లలో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ముందుగా ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ చిత్రం ఇప్పుడు అమెజాన్ ప్రైమ్‌లోనూ అందుబాటులో ఉందనేలా.. సదరు ఓటీటీ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఫ్లై హై సినిమాస్‌పై హర్ష గారపాటి మరియు రంగారావు గారపాటి ఈ సినిమాను నిర్మించారు. శివ పాలడుగు రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ ఆడియెన్స్‌ని సైతం ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ చిత్రం విడుదలైన రెండు ఓటీటీలలోనూ టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, కామెడీ ఇలా అన్ని అంశాలతో, మంచి సందేశంతో కూడిన ఈ చిత్రాన్ని ఓటీటీ ప్రేక్షకుల సైతం ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉందని చిత్రయూనిట్ కూడా సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ చిత్ర కథ విషయానికి వస్తే వినుకొండ అనే వూరిలో మూర్తి (అజయ్ ఘోష్) ఒక మ్యూజిక్ షాప్ పెట్టుకొని దానిపై వచ్చీ రాని ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తూ ఉంటాడు. అతని భార్య జయ (ఆమని) పిండి వంటలు చేసి అమ్ముతూ భర్తకి సాయపడుతూ ఉంటుంది. మ్యూజిక్ షాప్ అమ్మేసి ఒక మొబైల్ షాప్ పెట్టమని భర్తతో పోరు పెడుతూ ఉంటుంది. మూర్తికేమో సంగీతం వదలకూడదు, అందులోనే ఇంకా ఏదైనా కొత్తగా ప్రయత్నం చేసి ముందుకు వెళ్లాలని అనుకుంటాడు. ఆ వూర్లో ఎటువంటి ఫంక్షన్ అయినా మ్యూజిక్ ఈవెంట్ మాత్రం మూర్తి పెడుతూ ఉంటాడు. అలా ఒకసారి ఒక ఫంక్షన్‌లో మూర్తి చేసిన పని నచ్చి అక్కడి వాళ్ళు అతన్ని డీజే అయితే బాగుంటుంది, డబ్బు కూడా బాగా వస్తుంది అని సలహా ఇస్తారు. 52 ఏళ్ల మూర్తి డీజే అయి, కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందులనుండి బయట పడేయాలని, ఆన్‌లైన్‌లో దాని గురించి వెతకటం మొదలుపెట్టి తెలుసుకుంటాడు. అదే వూర్లో అంజన (చాందిని చౌదరి) అనే అమ్మాయి అమెరికానుండి వచ్చి డీజే అవ్వాలని అనుకుంటుంది. కానీ ఆమె తండ్రి (భాను చందర్) ఆమెకి అడ్డుపడతాడు, ఆడపిల్లలు అలాంటివి చెయ్యకూడదు అంటాడు. ఒక సందర్భంలో మూర్తి షాపుకు అంజన వచ్చి అక్కడ సంగీత కళాకారులని చూసి, మూర్తికి సంగీతం అంటే ప్రాణం అని తెలుసుకొని, అతనికి డీజే నేర్పుతా అని చెబుతుంది. ఇద్దరూ మంచి స్నేహితులు అవుతారు, కానీ వారిద్దరినీ చూసి వూర్లో వాళ్ళు ఇంకోలా భావిస్తారు. ఇంతకీ మూర్తి డీజే అయ్యాడా? అంజన తండ్రి మాట కాదని ఏమి చేసింది? మూర్తి, అంజన కలిసి ఎటువంటి ప్రయత్నాలు చేశారు? మూర్తి భార్య మూర్తి డీజే అయితే ఎందుకు ఒప్పుకోవటం లేదు? ఇలాంటి ప్రశ్నలన్నింటికీ ఓ మంచి మెసేజ్‌తో కూడిన సమాధానమే ఈ సినిమా.

# స్టార్ హీరోకి 4 ఏళ్లలో 2 హిట్లు, 12 ఫ్లాపులు!




బాలీవుడ్ స్టార్ హీరోలలో అక్షయ్ కుమార్ ఒకరు. బ్యాక్ టూ సినిమాలు చేస్తూ, ఏడాది పొడవునా బిజీగా గడుపుతున్నారు. ముప్పై ఏళ్ల సినీ కెరీర్ లో ఆయన ఎన్నో బ్లాక్ బస్టర్ విజయాలు అందుకున్నారు. కానీ గత కొన్నేళ్లుగా అక్కీకి ఏదీ పెద్దగా కలిసి రావడం లేదు. ముఖ్యంగా కోవిడ్ పాండమిక్ తర్వాత ఆయన పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఏ సినిమా కూడా ఆశించిన విజయాన్ని అందుకోవడం లేదు. కోట్లు ఖర్చు చేసి తీసిన చిత్రాలు మినిమం ఓపెనింగ్స్ తెచ్చుకోడానికి నానా తంటాలు పడుతున్నాయి. పాండమిక్ తర్వాత గడిచిన 4 ఏళ్లలో అక్షయ్ కుమార్ నుంచి 14 సినిమాలు వచ్చాయి. వాటిల్లో కేవలం 2 చిత్రాలు మాత్రమే ప్రేక్షకాదరణ పొందాయి. మిగతా డజను సినిమాలు డిజాస్టర్లుగా మారాయి. అక్షయ్ నటించిన 'లక్ష్మీ' చిత్రాన్ని కరోనా టైంలో డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ చేశారు. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లో విడుదలైన మొదటి భారీ బడ్జెట్ బాలీవుడ్ చిత్రం ఇది. ఇండియాలో థియేటర్లలోకి రానప్పటికీ.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫిజీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో థియేట్రికల్ రిలీజ్ అయింది. దీనికి విమర్శకుల నుంచి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. 2021లో అక్షయ్ కుమార్ నుంచి వచ్చిన సినిమా 'బెల్ బాటమ్'. ఇది ఆడియన్స్ ను ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. కోవిడ్-19 సెకండ్ వేవ్, వివిధ రాష్ట్రాలలో లాక్డౌన్ కారణంగా ఓపెనింగ్స్ కూడా రాలేదు. 150 కోట్లతో రూపొందించిన ఈ చిత్రం 50 కోట్లు మాత్రమే రాబట్టింది. ఆ తర్వాత వచ్చిన 'సూర్యవంశీ' సినిమా మాత్రం బాక్సాఫీసు వద్ద మంచి విజయం సాధించింది. కానీ వెంటనే ఓటీటీలో రిలీజైన 'అత్రంగి రే' చిత్రానికి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఇదే క్రమంలో అక్షయ్ నటించిన 'బచ్చన్ పాండే', 'సామ్రాట్ పృథ్వీరాజ్', 'రక్షా బంధన్' వంటి మూడు చిత్రాలు డిజాస్టర్లు అయ్యాయి. అలానే 'కట్పుట్లీ' మూవీ నిరాశ పరచగా.. 'రామసేతు', 'సెల్ఫీ' సినిమాలు ఘోర పరాజయం చవిచూశాయి. ఆ తర్వాత పంకజ్ త్రిపాఠితో కలిసి చేసిన '%ాపీ+% 2' చిత్రం సక్సెస్ సాధించింది. కాకపోతే అదే ఏడాది వచ్చిన 'మిషన్ రాణిగంజ్' మూవీ ఫ్లాప్ అయింది. 350 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కించిన 'బడే మియాన్ చోటే మియాన్' సినిమా దారుణమైన ఫలితాన్ని అందుకుంది. ఇప్పుడు లేటెస్టుగా 'సర్ఫిరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు అక్షయ్ కుమార్. ఇది 'ఆకాశం నీ హద్దురా' చిత్రానికి హిందీ రీమేక్. హీరో సూర్య నిర్మించిన ఈ సినిమాని ఒరిజినల్ డైరెక్టర్ సుధా కొంగర తెరకెక్కించారు. మంచి కంటెంట్ ఉన్న సినిమా అని రివ్యూలు చెప్పినప్పటికీ, కనీస ఓపెనింగ్ కలెక్షన్లు కూడా రాబట్టలేకపోయింది. సమోసాలు, ఛాయ్ ఫ్రీగా ఇస్తామన్నా జనాలు థియేటర్లకు రావడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయినా సరే అక్షయ్ కుమార్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. వరుస సినిమాలను లైన్ లో పెడుతున్నారు. 'ఖేల్ ఖేల్ మే', 'స్కై ఫోర్స్', 'జాలీ 'వెల్ కమ్ టూ జంగిల్', 'శంకర', 'హేరా ఫేరి 3' వంటి చిత్రాలలో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. అలానే 'కన్నప్ప' 'సింగం ఎగైన్' వంటి సినిమాల్లో అతిథి పాత్ర పోషించారు. మరి ఈ చిత్రాలలో అక్కీ మళ్ళీ ఫామ్ లోకి వస్తారేమో చూడాలి.

# హార్దిక్ పాండ్యాతో విడాకులు.. ఆ పనితో క్లారిటీ ఇచ్చేసిన నటాషా!



టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, అతని భార్య నటాషా స్టోంకోవిచ్ విడాకులు తీసుకోనున్నారని గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం అందరికీ తెలిసిందే. టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, అతని భార్య నటాషా స్టోంకోవిచ్ విడాకులు తీసుకోనున్నారని గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా.. తన సోషల్ మీడియా ఖాతాల నుంచి పాండ్యా ఇంటి పేరుని నటాషా తొలగించినప్పటి నుంచి ఈ రూమర్లు ఊపందుకున్నాయి. ఈ వ్యవహారంపై వాళ్లిద్దరూ ఇంతవరకూ స్పందించలేదు కానీ, వారి మధ్య చోటు చేసుకుంటున్న పరిణామాలు మాత్రం విడాకుల వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో నటాషా చేసిన ఓ పని.. ఆ రూమర్లకి మరింత ఆజ్యం పోసింది. తన కుమారుడు అగస్త్యను తీసుకొని.. ఆమె ముంబయి నుంచి సెర్బియాకు వెళ్లిపోయింది. బుధవారం తెల్లవారుజామున ముంబైయి విమానాశ్రయం వద్ద నటాషా తన కుమారుడితో కలిసి కనిపించింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అటు.. నటాషా సైతం తన ప్రయాణానికి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసింది. ఎయిర్‌పోర్టుకు బయలుదేరడానికి ముందు తన లగేజీని ప్యాక్ చేసుకుంటున్న ఫోటోతో పాటు కారులో తన పెంపుడు కుక్కతో కూడిన ఫోటోలను పంచుకుంది. "ఈ ఏడాదిలో ఆ సమయం వచ్చేసింది" అంటూ ఆ ఫోటోలను క్యాప్షన్ పెట్టింది. దానికి కన్నీళ్లతో కూడిన ఎమీజీ, విమానం, ఇల్లు, హార్ట్ సింబల్ వంటి ఇతర ఎమోజీలను జత చేసింది. దీన్ని బట్టి.. హార్దిక్, నటాషా విడిపోతున్నారన్న వాదనలు నిజమేనని దాదాపు క్లారిటీ వచ్చేసినట్లే. ఇదిలావుండగా.. 2020లో నటాషాను హార్దిక్ పాండ్యా ప్రపోజ్ చేయగా, దాన్ని ఆమె అంగీకరించింది. అనంతరం వీళ్లిద్దరు లాక్‌డౌన్‌లో పెళ్లి కూడా చేసుకున్నారు. ఆ వెంటనే వీళ్లకు ఓ కుమారుడు కూడా జన్మించాడు. వీరి సంసార జీవితం సాఫీగానే సాగింది కానీ.. ఇంతలో ఎవరి దిష్టి తగిలిందో ఏమో, ఇలా ఎవరికి వారే యమునా తీరు అన్నట్టు దూరంగా ఉంటున్నారు. ఇటు నటాషా తన కుమారుడితో కలిసి సెర్బియాకు వెళ్లిపోగా.. అటు హార్దిక్ శ్రీలంకతో జరగబోయే వన్డే సిరీస్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. టీ20 సిరీస్‌కు గాను భారత జట్టుకి నాయకత్వం వహించనున్నాడు కానీ, వన్డే సిరీస్‌కు దూరం కానున్నాడు. బహుశా భార్యతో విడాకుల కోసమే అతను ఈ బ్రేక్ తీసుకొని ఉండొచ్చు.

# ఎవరీ అయేషా ఖాన్?.. ఇప్పుడు యూత్‌ను ఊపేస్తోంది



ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల యూత్‌ను ఊపేస్తున్న ఒకే ఒక్క పేరు అయేషా ఖాన్. చేసిన మొదటి సినిమా ట్రైలర్‌లో కనిపించిన రెండు సెకన్ల వీడియోతో ఓవర్ నైట్‌లో యూత్ కలల రాణిగా మారింది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల యూత్‌ను ఊపేస్తున్న ఒకే ఒక్క పేరు అయేషా ఖాన్. చేసిన మొదటి సినిమా ట్రైలర్‌లో కనిపించిన రెండు సెకన్ల వీడియోతో ఓవర్ నైట్‌లో యూత్ కలల రాణిగా వీపరీతమైన ఫాలోయింగ్‌ను తెచ్చుకుందంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కువగా వెతుకుతున్న పేరేవరిదైనా ఉందా అంటే ఈ ముంబయ్ ముద్దుగుమ్మదే అయి ఉంటుంది. అంతలా ఈ అమ్మడు కుర్రకారును డిస్టర్బ్ చేసింది. కొంత కాలం ఈ టాలీవుడ్‌ను ఊపేయడం ఖాయంగా కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే 2020లో వచ్చిన హిందీ సిరీస్ బాల్ వీర్‌లో చిన్న పాత్రలో కనిపించిన ఈ చిన్నది అయేషా ఖాన్ తర్వాత ఏకంగా విశ్వక్ సేన్ గెస్ట్ రోల్ చేసిన ముఖచిత్రం సినిమాలో రెండో హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది గానీ అదో సినిమా వచ్చిన సంగతే జనాలకు తెలియదు. ఆ తర్వాత 2023 లో స్టార్ట్ అయిన హిందీ బిగ్‌బాస్ 17 లో కంటెస్టెంట్‌గా జాయిన్ అయి ఓ మోస్తరు గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత మళ్లీ తెలుగులో ఓం భీం భుష్ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చి ఒక్కసారిగా టాలీవుడ్‌ను షేక్ చేసింది. ముఖ్యంగా ఓం భీం భుష్ సినిమా విడుదలకు ముందు రిలీజ్ చేసిన ట్రైలర్‌లో పల్లెటూరి పడుచు వేషంలో హాట్ లుక్‌లో రెండు మూడు సెకన్లు మాత్రమే కనిపించి అందరి దృష్టిని తన వైపు తిప్పుకునేలా చేసింది అయేషా ఖాన్. ఆపై సినిమా విడుదలయ్యాక అందులో ఆమె గ్లామర్ కు కుర్రకారు ఫిదా అయిపోయారు. ఆ వెంటనే విశ్వక్ సేన్ కొత్త సినిమా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా నుంచి విడుదలైన పాట ఆమె క్రేజ్‌ను మరింతగా పెంచేశాయి. పడుకున్న ముసళోల్లు సైతం ఊరుకులు పెట్టించేలా ఈ అమ్మడు అ పాటలో తన అందాల విందును పంచింది. దీంతో ఇప్పుడు ఈ పాట యూ ట్యూబ్‌లో దూసుకుపోతుండగా సోషల్ మీడియాల్లోనూ ఈ పాటే ట్రెండింగ్‌లో ఉంది. మీరు ఇంతవరకు చూడలేదా ఇప్పుడే చేసి ఆస్వాధించండి మరి.

# ఇదేందయ్యా ఇది.. ఎప్పుడు చూడలా! మంటలు రేపుతున్న రుహానీ



రుహానీ శర్మ .. తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత తెలుగులో చాలా బిజీగా మారింది. తాజాగా అమ్మడు పోస్టు చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. రుహానీ శర్మ తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, దర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంధవ్, మార్చిలో విడుదల కానున్న ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగ నీతులు త్వరలో విడుదల కానుండగా మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగంగా ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించడం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహానీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం తను పాల్గొనే ఫోటో షూట్లతో పాటు, విహారయాత్రల ఫోటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది. తాజాగా కాసేపటి క్రితం అంతకుమించి అనేలాంటి ఫోటోలను షేర్ చేయగా ఆ ఫోటోలు సోషల్‌మీడియాకు పట్టిన బూజును దులిపేస్తున్నాయి.

# సిల్వర్ ఫ్రాకులో శ్రీయ గుండె గుభేల్ సిల్వర్ బ్లౌజులో గుండె గుభేల్మనిపిస్తోంది.



సిల్వర్ బ్లౌజులో గుండె గుభేల్మనిపిస్తోంది. వరుసగా డిజైనర్ గౌనుల్లో ఈ సీనియర్ నటి అందచందాలు హృదయాలను గెలుచుకుంటున్నాయి. ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే! అనే రేంజులో కనిపిస్తోంది ఈ బ్యూటీ. అయితే సదరు బ్యూటీ వయసు ఎంతో తెలిస్తే షాక్ తినకుండా ఉండలేరు. ఇంతకీ ఈ బ్యూటీ వయసు ఎంత? అంటే.. అక్షరాలా నలభై ఒకటి. ఇంత లేట్ వయసులోను శ్రీయ తనదైన అందం రూపలావణ్యంతో మతులు చెడగొడుతోంది. ఈ వేషధారణ చూడగానే అభిమానులు రెచ్చిపోతున్నారు. 41 వయసులో ఉన్నా ఇంకా శ్రీయలో టీనేజీ వైబ్స్ మిస్ కావడం లేదని కితాబిచ్చేస్తున్నారు. అందమైన చిరునవ్వు.. చేప కళ్లతో గుండెల్ని గిల్లేస్తోందని కూడా అభిమానులు పొగిడేస్తున్నారు. తాజా ఫోటోషూట్ లో రకరకాల డిజైనర్ గౌనుల్లో శ్రీయ ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. 2001లో సినీ అరంగేట్రం చేసినప్పటి నుండి సౌత్ - నార్త్ రెండు పరిశ్రమల్లోను సుపరిచితురాలిగా మారిన శ్రీయ విదేశీ క్రీడాకారుడు ఆండ్రీ కోశ్చీవ్‌ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లయి బిడ్డకు జన్మనిచ్చినప్పటికీ ఈ రోజు కూడా తనపై ప్రశ్నార్థకమైన చూపుల తాకిడిని అనుభవిస్తున్నట్లు జాతీయ మీడియా ఇంటర్వ్యూలో వెల్లడించింది. పరిశ్రమలోని మహిళా నటీనటులను పనికిమాలిన వ్యక్తులుగా భావిస్తారా? అనే ప్రశ్నకు శ్రీయ సమాధానం ఇచ్చింది. అన్ని సమయాల్లో ఇలానే జరుగుతుందని శ్రీయ చెప్పింది. నాకు ఇలానే అనిపిస్తుంది. అందుకే నేను నా పాత స్నేహితులను ఇష్టపడుతాను.. తిరిగి వారితోనే నాణ్యమైన సమయాన్ని గడుపుతాను.. అని తెలిపింది. శ్రియా శరణ్ ప్రస్తుతం తన తదుపరి సిరీస్ షోటైమ్ విడుదల కోసం ఎదురుచూస్తోంది. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసుకున్న కథాంశం సినీపరిశ్రమ నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించేదే. ఇక్కడ అబద్ధాలు, మోసం, అధికారం, స్టార్‌డమ్ సహా చిత్ర పరిశ్రమలో తెరవెనుక వ్యవహారాలపై తెరకెక్కిన వెబ్ సిరీస్ ఇది అని శ్రీయ తెలిపింది.

# నేడు రూ. లక్ష లోపు రుణమాఫీ

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, జూలై 17 : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు 23, 779 రైతుల కు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఈ క్రింది రైతు వేదికల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని పేర్కొన్నారు. వేములవాడ మండలం మారపాక, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, కోనరావుపేట మండలం నిజామాబాద్, వేములవాడ అర్బన్ మండలం హన్మాజీపేట, తంగళ్ళపల్లి మండలం తాడూరు, ముస్తాబాద్ మండలం బదనకల్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, ఇల్లంతకుంట, వీర్నపల్లి, రుద్రంగి రైతు వేదికల్లో కార్యక్రమాన్ని చేపట్టనున్నామని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతు వేదికలు, గ్రామపంచాయతీ భవనాల వద్ద రైతుల రుణ మాఫీ వివరాల జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు. రుణమాఫీ పొందే రైతులు వారి గ్రామాల్లోని ఆయా ప్రదేశాల వద్ద జాబితా సరిచూసుకోవాలని కోరారు. రైతు వేదికల వద్ద కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు రుణమాఫీ పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు సందేశం ఇవ్వనున్నారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. రైతు వేదికల వద్ద నిర్వహించనున్న కార్యక్రమాలకు రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఇక్కడ మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో ప్రభుత్వ విప్ ఆది పూజలు



వేములవాడ జులై 17 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామిని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య చిలుక రమేష్, కనికరపు రాకేష్, పులి రాంబాబు గౌడ్,నామాల లక్ష్మీరాజం, తుమ్ మధు, గూడూరి మధు, పాత సత్యలక్ష్మి, కదిరి రాజ్ కుమార్,పుల్కం రాజు, కోలకాని రాజు, తోట రాజు,నాగుల విష్ణు, తోటలహరి, తాటికొండ వాణి, గుర్రం తిరుపతి, అక్కనపెల్లి నరేష్, అంబాటి చందు, నేరెళ్ల శ్రీధర్, పోతుగంటి వెంకన్న, పల్లపు రాజేందర్ తదితరులు ఉన్నారు.

# తెరపైకి ప్రోటోకాల్ రచ్చ




**హైదరాబాద్, జూలై :** తెలంగాణలో ప్రోటోకాల్ ఫైట్ స్టార్ట్ అయ్యింది. ప్రొటోకాల్ పాటించలేదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిరసనకు దిగడం హాట్ టాపిక్‌గా మారింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితను స్టేజ్‌పైకి పిలవకుండా.. ఓడినవారిని పిలవడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. ఎమ్మెల్యేల హక్కులను కాలరాస్తున్నారంటూ అధికారపార్టీపై నిప్పులు చెరిగారు.ప్రోటోకాల్ ఇష్యూపై ఘాటుగా రియాక్ట్ అయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అధికార కాంగ్రెస్.. ఎమ్మెల్యేల హక్కులను కాలరాస్తోంది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందంటూ.. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కి బహిరంగ లేఖ రాశారాయన. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులను కాలరాస్తూ ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. శాసనసభ్యుల హక్కులను ఉద్దేశపూర్వకంగా రేవంత్ సర్కార్ ఉల్లంగిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేల హక్కులు, ప్రోటాకాల్ ఉల్లంఘనలు జరగకుండా అడ్డుకోవాలి స్పీకర్‌ను కోరారు. ఈ మేరకు సీఎస్, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అవసరమైతే ఈ అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో కూడా లేవనెత్తుతామన్నారు కేటీఆర్.రాష్ట్రంలో ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఇటు మాజీ మంత్రి హరీష్ రావు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల హక్కులను కాలరాయడానికి మీరెవరంటూ నిప్పులు చెరిగారు. ఎమ్మెల్యే అయిన మహిళా ప్రజాప్రతినిధికి ఇందిరమ్మ రాజ్యంలో గౌరవం లేదా..? ప్రజలు గెలిపించిన నాయకులకు విలువ లేదా..? ఎమ్మెల్యేగా గెలిచిన మనిషిని విస్మరించి, కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తికి అధికార యంత్రాంగం సలాం కొట్టడం ఏమిటి..? అంటూ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్న ఆయన.. ప్రోటోకాల్ విషయంలో ప్రజాప్రతినిధులకు జరుగుతున్న అవమానం పట్ల స్పీకర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా రాష్ట్రంలో లేటెస్ట్‌గా ప్రోటోకాల్ రగడ నడుస్తోంది. ఎమ్మెల్యే సబిత ప్రోటోకాల్ ఘటనపై బీఆర్ఎస్ నేతలు నిప్పులు కక్కుతున్నారు. మరి ఇష్యూ ఇంకెంత దూరం వెళ్తుందో చూడాలి

# తాత్కాలిక ఉద్యోగులతోనే హెచ్ఎండీఏ



**హైదరాబాద్, జూలై :** హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో హెచ్ఎండీఏది కీలక పాత్ర. ఏడు జిల్లాల పరిధిలో విస్తరించి, మౌలిక వసతులు, భవన నిర్మాణ అనుమతులలో అత్యంత ప్రముఖ పాత్రను పోషిస్తుంది. హైదరాబాద్ పరిధిని విస్తరించేలా, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామంటూ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. అదే సమయంలో హెచ్ఎండీఏను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, సంస్థ బలోపేతానికి అవసరమైన మానవ వనరుల కొరత ఇప్పుడూ ఆ సంస్థను వేధిస్తున్నాయి. ఏళ్లుగా ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో, డిప్యూటేషన్ ఉద్యోగులతో నెట్టుకొస్తుంది. దీంతో హెచ్ఎండీఏ అధికారులను పూర్తి స్థాయిలో అమలులోకి రావడంలో జాప్యం జరుగుతుంది. గడిచిన కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను ఇకనైనా భర్తీ చేస్తే గానీ హెచ్ఎండీఏ బలోపేతం సాధ్యం కాదనీ పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.భారీ లే అవుట్లు, ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్ ప్రాజెక్టులు, సిటీ నలువైపులా కొత్త కొత్త టౌన్‌షిప్‌లకు అనుమతులు ఇవ్వడంలో హెచ్ఎండీఏదీ ప్రధాన పాత్ర. అంతే కాకుండా నగరానికి మణిహారంగా ఉన్న ఓఆర్ఆర్ నిర్వహణ, అవుటర్‌కు సమీపంలో లంగ్ స్పేస్‌ను పెంచడంలో కీలకమైన అర్బన్ ఫారెస్ట్ పార్కుల నిర్మాణంతో పాటుగా మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వంటి వ్యవహారాలన్నీ హెచ్ఎండీఏ నిర్వహిస్తోంది. ఇందులో ప్లానింగ్, ఇంజనీరింగ్‌తో పాటు అర్బన్ ఫారెస్ట్రీ వంటి ప్రధాన విభాగాలు ఉండగా, హెచ్ఎండీఏ ఇప్పటివరకు ఎన్నో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు, నిర్మాణ అనుమతులను జారీ చేసింది. ఓ వైపు నిర్మాణ అనుమతులకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా, నిర్మాణ అనుమతులను పర్యవేక్షించడానికి ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. అదే విధంగా కీలకమైన ప్రాజెక్టులను చేపట్టే ఇంజనీరింగ్ విభాగం కూడా చాలీచాలనీ సిబ్బందితో నెట్టుకొస్తుంది. ఎక్కడా ఏ ప్రాజెక్టును చేపట్టాలి. ఎప్పుడూ వాటిని పూర్తి చేయాలనే విషయాలను పర్యవేక్షించేందుకు సిబ్బంది కరువైంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ పరిధిని ట్రిపుల్ ఆర్ వరకు విస్తరించాలనే ప్రతిపాదనలను తెర మీదకు తీసుకువస్తున్న తరుణంలో, సిబ్బంది కొరత ఇప్పుడు ఆ విభాగంలో చర్చనీయాంశంగా మారింది. 18 ఏండ్ల కిందట హెచ్ఎండీఏకు 600 పోస్టులు మంజూరైతే, ఇప్పటివరకు ఉద్యోగుల సంఖ్య 15శాతం లోపే ఉంటుంది. ఇక ఉద్యోగులందరినీ డిప్యూటేషన్, అవుట్ సోర్సింగ్ విధానంలో ఎప్పుడో భర్తీ చేసిన సిబ్బందితోనే ఇప్పటికీ నెట్టుకొస్తున్నారు.ఇన్నాళ్లుగా డిప్యూటేషన్ విధానంలో నెట్టుకొచ్చినా, పరిధిని పెంచే యోచనలో ఉన్న ప్రభుత్వానికి భర్తీ విషయంపై దృష్టి పెట్టాలని అంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఖజానా నింపడంలో కీలకమైన ప్లానింగ్ విభాగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు మాతృ సంస్థ ఉద్యోగులను కాదనీ, డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులే వ్యవహారాలు చక్కబెట్టుస్తున్నారు. ఈ క్రమంలో బిల్డింగ్, లే అవుట్ అనుమతుల విషయంలో కీలకమైన ఈ విభాగాన్ని పూర్తి స్థాయిలో మాతృ సంస్థ ఉద్యోగులను తీసుకు రావడం వలన, పాలన వ్యవహారాల్లోనూ పారదర్శకత పెరుగుతుంది. కానీ, ప్రభుత్వం అవేవీ పట్టనట్లుగా కేవలం పరిధి పెంచి ఉన్న సిబ్బందితోనే నెట్టుకొస్తూ రెవెన్యూ పెంచుకునేందుకు దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. సిబ్బంది కొరత కారణంగా పని ఒత్తిడి పెరుగుతుందే తప్పా? సమర్థవంతంగా పనిచేసే సిబ్బంది లేరని హెచ్ఎండీఏ వర్గాలు చెబుతున్నాయి. అధికారంలోకి వస్తే లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ చెప్పిన కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి, ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాల భర్తీపై ఒక్కసారి కూడా చర్చించలేదు. ప్రధానంగా ప్రభుత్వానికి రెవెన్యూ తీసుకు రావడం లో కీలకమైన ప్లానింగ్ విభాగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. తాజాగా అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్న ఉద్యోగు లు, పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి లేఖ రాశారు.

# ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

## – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, జూలై-17: జిల్లా ఆసుపత్రి ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆస్పత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్, ఫార్మసీ విభాగం, కంటి వైద్య విభాగం, దంత వైద్య విభాగం, టాయిలెట్లు, జనరల్ వార్డ్ లను కలెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే తాత్కాలిక ప్రాతిపదికన నియామకం చేసేందుకు ఫైల్ పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆసుపత్రి పారిశుధ్యం అంశంలో కొంత అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ రెగ్యులర్ గా టాయిలెట్లను శుభ్రం చేయాలని, ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైయినేజిలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత ఇంజనీర్లకు తెలియజేసి మరమ్మత్తు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి పారిశుధ్య కాంట్రాక్టర్ కు వెంటనే మెమో జారీ చేయాలని, పారిశుధ్య కార్మికులు రెగ్యులర్ గా వచ్చి ఆస్పత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేయని పక్షంలో వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి ఆపరేషన్ విభాగంలో అవసరమైన ఆప్తమాలజిస్ట్ మైక్రోస్కోప్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో ఇద్దరు దంత వైద్యులు అందుబాటులో ఉన్నందున జిల్లా ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య సేవలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించే మందుల చిట్టీలు, వారికి సరఫరా చేసిన మందుల వివరాలు పూర్తి స్థాయిలో ఈ- అవషదీలో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే డైట్ వివరాలను ఆర్.ఎం.ఓ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని,రోగులకు ప్రతి రోజు గుడ్లు, నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆకస్మిక తనిఖీ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజా భవన్ లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం



హైదరాబాద్ జూలై 17 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : ప్రజా భవన్ లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీఆర్ రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు.

ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పాం..

ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారు...ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు.

పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు.

గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం.

రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు...

రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యత.

ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలి.

వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాలి.

నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు...

రేపు సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నాం

రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళతాయి.

నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తాం.

ఆగస్టు లో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తాం..

ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడంలేదు.

రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది.

అందుకే ఏకమొత్తంలో రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నాం..

రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ.2లక్షల రైతు రుణమాఫీ.

మనం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించండి.

గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించండి.

రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పండి..

రుణమాఫీపై జాతీయస్థాయిలో చర్చ జరగాలి.

దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేయలేదు.

రాహుల్ గాంధీ ఇచ్చిన గ్యారెంటీని అమలు చేశామని పార్లమెంట్ లో ఎంపీలు ప్రస్తావించాలి.

రేపు గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కూడలి నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలి.

# వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం ప్రారంభోత్సవనికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



వేములవాడ జులై 17 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : వేములవాడ పట్టణంలో చెక్కపల్లి చౌరస్తా వద్ద నూతనంగా వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం ప్రారంభోత్సవనికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జండా ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరంలిఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు. ప్రజలకు ప్రభుత్వంనికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారనీకి కృషి చేయాలి. పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలి.. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేర్చుతున్నాం. రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగినది. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కాబడి ఉన్నవి త్వరలోనే లబ్ధిదారులు ఎంపిక చేసి వారికి అందజేస్తాము. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 కే సిలిండర్ వంటి కార్యక్రమాలు ఇప్పటికీ అమలు చేస్తున్నాం. రాహుల్ గాంధీ తుక్కుగూడలో రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ అమలు చేస్తున్నాం. దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో ఒక చరితాత్మక, సాహసోపేతమైన నిర్ణయంగా రైతు రుణమాఫీ కాబోతోంది. రాష్ట్రవ్యాప్తంగా 31 వేల కోట్ల మేర రుణమాఫీ చేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఒక పండగ వాతావరణం నెలకొంది.. రేపునుంచి ఏకకాలంలో రైతులందరికీ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. రుణమాఫీ పై మనం రైతులకు చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. గతంలో పదేండ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేశారు. పదేండ్లలో రెండుసార్లు కలిపినా కేవలం రూ. 28 వేల కోట్లు రుణమాఫీ చేసింది. 1 లక్ష రుణా మాఫీ చేస్తాం అని వారు 2014లో రూ.16 వేల కోట్లు మాఫీ చేసింది. 2018లో దాదాపు రూ.12 వేల కోట్లు మాఫీ చేసింది.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.